# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) బుధవారం07 ఆగస్టు2024 పేజీలు : 12

Digital Edition


# సింబా సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో

## ఓదెల మండల వాసులు సందడి

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన దర్శక నిర్మాతలు ప్రకృతి పరిరక్షణ సందేశంతో రూపొందించిన సింబా సినిమా ప్రీ రిలీజ్ వేడుకలు హైదరాబాదులో అంగరంగ వైభవంగా జరిగాయి . జీలకుంట వాసి దాసరి రాజేందర్ రెడ్డి నిర్మాణ భాగస్వామ్యంతో ఓదెల దర్శకుడు సంపత్ నంది మార్గదర్శకత్వంలో రూపొందిన సింబా సినిమా ఈనెల తొమ్మిదో తేదీన థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రి రిలీజ్ వేడుకల్లో రాజకీయ,చలనచిత్ర రంగాలకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొని సందడి చేశారు.మాజీ రాజ్యసభ సభ్యులు సంతోశ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దంపతులు ఈ వేడుకలలో పాల్గొనడం చిత్ర కథకు ఎంతో స్ఫూర్తిగా నిలిచింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణ అందరి ధ్యేయం కావాలన్నారు.ఈ సంద ర్భంగా నటి అనసూయ మాట్లాడుతూ.. “ మంచి సినిమాలో నాకొక చక్కటి పాత్ర ఇచ్చి నందుకు దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. జగపతిబా బుతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఓ సరికొత్త కథతో తెరకెక్కిన చిత్రమిది. సంపత్ నంది ఈ స్క్రిప్ట్ ను అద్భుతంగా తీర్చిదిద్దారు. జగపతి బాబు వృత్తి నిబద్ధత చూసి ప్రేరణ పొందా” అన్నారు.

“అందరికీ కనువిప్పు కలిగేలా.. ఓవైపు వినోదం పంచుతూనే మరోవైపు మంచి సందేశమిచ్చే చిత్రం ‘సింబా’. ఇది ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు” అన్నారు దర్శ కుడు సంపత్ నంది. సమాజానికి మంచి చేయాలని..ఏదైనా తిరిగి ఇవ్వాలని ఈ చిత్రం చేశాం. ఈ కథ అందర్నీ ఆలో చింపజేస్తుంది” అన్నారు.జీలకుంట మాజీ సర్పంచ్ పత్తి సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమానికి పొడిగింపు గా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తమ గ్రామం నుండి ప్రారంభించాలని కోరారు. అధ్యంతం ఆసక్తికరం గా వినోద భరితంగా సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓదెల మండల ప్రజలు తమ ప్రాంతానికి చెందినవారు నిర్మించి దర్శకత్వం వహిస్తున్న సింబా సినిమా ముందస్తు విడుదల వేడుకలలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# బస్సులో బంగారం పట్టివేత

**ప్రజా గొంతుక డెస్క్**

సంగారెడ్డి జిల్లాలో పోలీసులు భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద జాతీయ రహదారిపై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తనిఖీలు చేపట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు సుమారు 4.8 కిలోల బంగారు ఆభరణాలను పట్టుకున్నారు. ముంబయి నుంచి హైదరాబాద్‌కు వీటిని తరలిస్తున్నట్లుగా గుర్తించారు. సరైన పత్రాలు లేకపోవడంతో చంద్రేష్ అనే వ్యక్తి నుంచి ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.బంగారంతో పాటు, దాన్ని తరలిస్తున్న వ్యక్తిని సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# హైదరాబాద్‌లో ట్రైజిన్ ఏఐ

# ఇన్నోవేషన్ సెంటర్

**-ఆరు నెలల్లో కార్యకలాపాల ప్రారంభం.. వెయ్యి మందికిపైగా ఉద్యోగాలు, శిక్షణ**

**ప్రజా గొంతుక డెస్క్**

ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్ లో తమ అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సెంటర్ నెలకొల్పనుంది.

అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని అధికారుల బృందంతో ట్రైజిన్ కంపెనీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే సెంటర్ పై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ట్రైజిన్ కంపెనీ డేటా అనలిటిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్‌లకు అవసరమయ్యే ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్ అందిస్తుంది. హైదరాబాద్ లో ట్రైజిన్ కంపెనీ అర్టిఫిషియల్ ఇంటెలెజెన్స్ ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేండ్లలో 1,000 మందికి పైగా ఉద్యోగులను నియమించుకొని శిక్షణను అందిస్తుంది.

ట్రైజిన్ కంపెనీ మొత్తం ఆదాయం 160 మిలియన్ డాలర్లకు పైగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ కంపెనీలో పని చేస్తున్న 2,500 మందిలో వెయ్యి మంది మన దేశంలో ఉండగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో దాదాపు వంద మంది ఉన్నారు. మరో ఆరు నెలల్లోనే తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు ఈ కంపెనీ ప్రకటించింది. రెండు దశాబ్దాలకు పైగా ఐక్య రాజ్య సమితితో పాటు అనుబంధ విభాగాలకు ట్రైజిన్ కంపెనీ సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. గత ఏడాది నుంచి ట్రైజిన్ కంపెనీ తమ సేవలను అందుకుంటున్న సంస్థల్లో అర్టిఫిషియల్ ఇంటెలెజెన్స్ వినియోగంతో పాటు ఫలితాలపై విశ్లేషణలు చేస్తోంది. అన్ని రంగాలలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది.



# చంద్రబాబు ఏం సాధిస్తారు?.

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి**

ప్రజా గొంతుక, న్యూస్ డెస్క్



దాడిలో గాయపడిన వైఎస్సార్సీపీ కార్యకర్తలిద్దరినీ మంగళవారం సాయంత్రం విజయవాడ ఆస్పత్రిలో జగన్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.నవాబ్పేటలో ప్లన్ ప్రకారమే కర్రలతో కొట్టారు. సుమారు 20 మంది కలిసి దాడి చేశారు. ఇలాంటి ఘటనలతో చంద్రబాబు ఏం సాధిస్తారు?. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిమ్మల్ని ఆదుకుంటూ వచ్చాడు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పింది. చివరకు.. మహిళలు, చిన్నారులపైనా అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇష్టం వచ్చినట్లు దాడులు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరిస్తున్నా.. దాడులు ఆపాలి. ఇప్పటికైనా గవర్నర్ జోక్యం చేసుకోవాలి.

గ్రామస్థాయి నుంచి భయానక పరిస్థితి కల్పిస్తున్నారు. ఈ అరాచకాలను రాజకీయ పక్షాలకు వివరించాం. జాతీయ స్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పుడు గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. హైకోర్టుకు.. అవసరమైతే సుప్రీం కోర్టు దాకా వెళ్తాం.ప్రజల్లో కొత్తగా ప్రభుత్వం మీద వ్యతిరేకతకు కాస్తో కూస్తో టైం పడుతుంది. కానీ, చంద్రబాబు మీద వ్యతిరేకత చాలా వేగంగా పెరిగిపోతోంది. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి పాలన మీద దృష్టి పెట్టడం లేదు. మేనిఫెస్టోలో హామీల్ని నెరవేర్చడం లేదు. దాడుల్ని ప్రోత్సహిస్తున్నారు. స్కూళ్లు, ఆస్పత్రుల్ని నిర్వీర్యం చేస్తున్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేస్తానని మోసం చేశారు. పిల్లలను, అక్కాచెల్లెమ్మలను, తల్లులను.. ఇలా అందరినీ మోసం చేస్తున్నారు. పిల్లలు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు... ఇవేవీ జాప్యం కాలేదు.

# యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

ప్రపంచస్థాయి టెక్ దిగ్గజ సంస్థలను, పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఏపీఏసీ హెడ్ సంజయ్ గుప్తాలతో వర్చువల్గా సమావేశమయ్యారు. రాష్ట్రంలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుపై వారితో చర్చించినట్లు చంద్రబాబు ‘ఎక్స్’ వేదికగా ప్రకటించారు.వారిద్దరితోనూ ఆన్లైన్ వేదికగా భేటీ కావడం ఆనందంగా ఉందని సీఎం పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నైపుణ్యాభివృద్ధి, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్లను ప్రోత్సహించేందుకు స్థానిక భాగస్వాముల సహకారంతో ఈ అకాడమీ ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. అలాగే, ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయబోయే మీడియా సిటీకి సాంకేతిక సహకారం అందించే అవకాశాలపైనా వారితో చర్చించినట్లు పేర్కొన్నారు.

## స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్

రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రభుత్వ జూనీయర్ కళాశాలను సందర్శించారు విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు సమయానికి బస్ సౌకర్యం కల్పించే విదంగా అధికారులకు సూచిస్తానని అన్నారు మోడల్ స్కూల్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సమయానికి బస్ వచ్చేలా చేస్తానని తెలిపారు జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా చూడాలని అన్నారు ప్రతి ఒక్కరు ఒక్క మొక్క నాటాలి దాని సంరక్షణ మన బాధ్యత అని తెలిపారుకళాశాల లోని వాటర్ ప్లాంట్ పరిశీలించారు వాటర్ ప్లాంట్ చిన్న చిన్న సమస్యలు ఉండడం తో మరమ్మతులు చేపిస్తనాని తెలిపారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు , మండల కాంగ్రెస్ అద్యక్షులు , కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ సర్పంచులు , మాజీ ఉప సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హొదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//

ప్రపంచ తల్లిపాల బాల వారోత్సవాలు లో భాగంగా నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అలీ నగర్ అంగన్వాడి సెంటర్ పరిధిలో ఉన్న 7 నెలల నుండి రెండు సంవత్సరాల పిల్లల గృహాలని సందర్శించి , ఇంటింటి గృహ సందర్శన పుస్తకము ఉపయోగించి, సూపర్వైజర్ రమాదేవి తల్లులకు, పిల్లలకు తీసుకోవాల్సిన పోషకాహారం ఏ టైం లో ఎంత తీసుకోవాలి రోజుకు 100ఎం ఎల్ మిల్లీల మూడుసార్లు ఇవ్వాలని మార్నింగ్ వన్ కప్ మిల్క్, ఉడికించిన గుడ్డు,లేదా 50 గ్రాములు బాలమృతం 9 గంటలకు ఇవ్వాలి 11 గంటలకు సీజన్ వారిగా దొరికే అన్ని రకాల పండ్ల గుజ్జుగా చేసి పెట్టాలి,1 గంటకు భోజనము లేదా రొట్టె కానీ ఆకు కూరలు పప్పు ఉడికించిన కూరగాయలు మెత్తగా చేసి ఒక స్పూను నెయ్యి గాని నూనె గాని వేసి తినిపించాలి.నాలుగు గంటలకు బాలామృతం 50 గ్రాములు తినిపించాలి, సాయంత్రం ఏడు గంటలకు భోజనం లేదా రొట్టె కూరగాయలు ఆకు కూరలతో తినిపించాలి ఇలా టైం ప్రకారం తినిపించడం వల్ల పిల్లల్లోని పోషణ లోపాలను నివారించవచ్చును వారు వయసుకు తగిన బరువు ఎత్తు క్రమంగా పెరుగుతారు ప్రతి నెల 1నుండి 5 వ తేదీ లోపు అంగన్వాడీ కేంద్రంలో ఎత్తు,బరువు తీయించుకొని వాళ్ల పోషణ స్థాయి ఎలా ఉన్నదనేది తెలుసుకోవచ్చును,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఫర్జానా,ఆశ వహీదున్నిసా బేగం,ఆర్పీ ఆర్ నాగమణి ,తల్లులు, అత్తలు పాల్గొనడం జరిగింది.....

## వన సంరక్షణతోనే మన సంరక్షణ

అమ్రాబాద్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ పి.మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినట్లు అమ్రాబాద్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ పి.మల్లేష్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో రెండవ రోజులో భాగంగా శ్రమ దానం, డ్రైనేజీ క్లీన్ చేయించడం, బ్లీచింగ్ పౌడర్ క్లీన్ చేయించడం, ఓహెచ్ఆర్ఎస్, ట్యాంక్ క్లీన్ చేసి క్లోరినేషన్ చేయడం,ఎంపిడివో ఆఫీస్ లో వన మహోత్వ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ పి.మల్లేష్ మాట్లాడుతూ వన సంరక్షణతోనే మానవత్వం రక్షణ ఉంటుందని, పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి అడవులను కాపాడుకోవాలని అయన అన్నారు. స్వచ్ఛదనం కార్యక్రమంతో పాటు గ్రామాలలో చెట్లను పెంచి పచ్చగా ఉంచుకోవాలని, అడవులతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అమ్రాబాద్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ పి.మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖైరత్,మల్లేష్, అబ్బు, గ్రామస్తులు,గ్రామ పంచాయతీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రెండు పంటలకు సాగునీరు అందిస్తాం, నల్లగొండ జిల్లా కలెక్టర్- సి నారాయణ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ :జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జునసాగర్ ప్రాజక్ట్ ద్వారా ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో రెండు పంటలకు సాగునీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ నీటి సామర్థ్యానికి చేరువలో ఉన్నందున సోమవారం ఆయన నాగార్జున సాగర్ ప్రాజక్ట్ క్రెస్ట్ గేట్లను తెరిచి సాగు నీటిని దిగువకు వదిలివేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజక్ట్ 8 గేట్లును 5 ఫీట్ల ఎత్తు తెరవడం జరిగిందని,సాయంత్రం వరకు మొత్తం 14 గేట్లను తెరవనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇదివరకే నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ఎడమ కాలువ ద్వారా పూర్తిగా సాగు కోసం నీటీని వదలడం జరిగిందని, గత సంవత్సరం సాగునీరు లేనందున నీటిని వదలలేదని, ఈసారి సాగునీటిని వదిలినందున ఆయకట్టు రైతులందరూ సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం రిజర్వాయర్లో ఉన్న నీటి సామర్థ్యం ఆధారంగా ఈ సంవత్సరం పంటలకు పూర్తిస్థాయిలో నీటిని అందించనున్నట్లు తెలిపారు.కాలువలకు సాగునీటిని కొంచెం కొంచెంగా విడుదల చేస్తున్నామని, ఎక్కడైనా కాలువలు బలహీనంగా ఉన్నచోట గుర్తించి వాటికి మరమ్మతులు చేస్తూ మూడు, నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో సాగునీటిని వదలనున్నట్లు ఆయన చెప్పారు.అలాగే చెరువులన్ని నింపుతామన్నారు. ఆయకట్టు రైతులందరూ సాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 584 అడుగుల మేర నీరు ఉందని,14 గేట్ల ద్వారా రెండు లక్షల క్యూసెక్కుల నీటిని కిందికి వదిలేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందని, శ్రీశైలం ప్రాజెక్టు నుండి వచ్చే వరద ఆధారంగా సాగునీటిని పెంచడం, తగ్గించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ క్రెస్ట్ గేట్లను ఎత్తివేసినందున నది పరివాహక ప్రాంతంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా నదిలోకి స్థానానికి గాని, ఈతకు వెళ్లవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నది లోకి వెళ్ళవద్దని, పశువులు, గేదేలు, మేకల వంటి వాటిని నదిలోకి తీసుకువెళ్లకూడదని ఆయన హెచ్చరించారు. నాగార్జునసాగర్ కు పై నుండి వస్తున్న వరదను దృష్టిలో ఉంచుకొని గేట్లు ఎత్తే విషయాన్ని ముందుగానే ఆదివారం నుండి ప్రజలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు,ఈఈ మల్లికార్జునరావు,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృష్ణ నీటికి పూజలు నిర్వహించారు.

## కేటీఆర్‌కు చట్టం, న్యాయం ఎందుకు కనిపియ్యలేదు

మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కేటీఆర్ కేసీఆర్ కాపాడుకోలేక పోతున్న నాయకులను తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ తీసుకుంటుందని, వాళ్ళను ఆపడానికి చేస్తున్న ప్రయత్నం చూస్తుంటే నవ్వు వస్తుందని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న అన్నారు.మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాలలో బీఆర్ఎస్ సరైన పద్ధతిని పాటించలేదని, కేసీఆర్ వల్లనే రాష్ట్రంలో ఈ పరిస్థితులు వచ్చినవన్నారు.పార్టీ ఫిరాయింపుల అనేవి కేవలం తెలంగాణలోనే కాదు దేశంలోనే ఒక తంతుగా మారిందని, టీడీఎల్పీని, సీఎల్పీని మెర్జ్ చేసుకున్నప్పుడు వాళ్లకు కేటీఆర్ కు,కేసీఆర్ కు సిగ్గు అనిపించ లేదా అని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్ కు చట్టం,న్యాయం ఎందుకు కనిపియ్యలేదని, రాజకీయాలలో మీకోక న్యాయం,ఇతరులకు ఇంకో న్యాయం ఉండదని, చట్ట పరమైన అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం ధీటుగా ఎదుర్కోగలదన్నారు. ఫిరాయింపులు తెలంగాణలోనే కాదని.. దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు. కేవలం కేసీఆర్ కారణంగానే రాష్ట్రంలో ఈ పరిస్థితులు వచ్చాయని తెలిపారు. రాజకీయాల్లో బీఆర్ఎస్‌కో న్యాయం.. కాంగ్రెస్‌కో న్యాయమా? అని ప్రశ్నించారు. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దాదాపు ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరికొందరు చేరికకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతూ వస్తున్నారన్నారు.

## "ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు"



భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:

రామ చంద్ర పురం పాఠశాలలో ఆచార్య జయ శంకర్ జయంతి వేడుక,,... పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్,, ఈ రోజు పాఠశాలలో ప్రొపెసర్ ఆచార్య జయ శంకర్ జయంతి వేడుక ఘనంగా జరిగింది, జయ శంకర్ సార్ యాదిలో సమావేశం జరిగింది, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్ మాట్లాడుతు, సామాజిక అసమానతలు, ప్రాంతీయ వివక్ష, తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కల్తో జన చైతన్యం కల్గించి, తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్ అనీ వ్రాత రూపంలో ముందుకు తీసుకువెళ్లిన మహా నీయుడి జయంతి జరపడం గొప్ప విషయం అనీ పేర్కొన్నారు, తొలి దశ ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు అక్షర సైనికుడిగా సిద్ధాంత కర్తగా సారు ప్రస్థానం గడపగడపను కదిలించింది ఊరూరా ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను రగిలించింది ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రకటన వచ్చేలా చేసింది సారు కన్నకల సహకారమై సగర్వంగా తెలంగాణ తల్లి ప్రత్యేక రాష్ట్రమై నిలిచింది జయశంకర్ సారు మన కండ్ల ముందు లేకపోయినా ఆయన చేసిన పోరాట ఫలితం ఈరోజు ఈ ప్రత్యేక తెలంగాణ అని అన్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ తాటి కార్తీక్, అంగన్వాడీ టీచర్ వెంకట లక్ష్మీ, ఎ యన్ యం సీత, ఎప్సిబా, వెంకటరమణ, కిషన్, రాంబాయి, వెంకట నర్సమ్మ తదితరులు పాల్గోన్నారు,

## ఎస్టి ఏబిసిడిల వర్గీకరణ పై రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ ఆవిష్కరణ.



కోనేటి నరసింహరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ మరియు తెలంగాణ ఎరుకల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ. ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 10వ తేదీన. జరిగే.ఎస్టీ ఏ బి సి డి ల వర్గీకరణ పైన రౌండ్ టేబుల్ సమావేశం సంబంధించిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ.పోస్టర్ను నల్లగొండ పట్టణంలో ఎన్జీ కాలేజీ ముందు. డాక్టర్ జగ్జీవన్ రావు విగ్రహం దగ్గర ఆవిష్కరించడం జరిగినది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణలో అన్ని జిల్లాలలో ఉద్యోగులు మేధావులు . పాల్గొనాలని. రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ. రాష్ట్ర ఉపాధ్యక్షుడు. రుద్రాక్ష నరసింహ టిఎంఆర్పిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు. మారపాక నరేందర్ రుద్రాక్ష ఏడుకొండలు నల్లగొండ ఉపాధ్యక్షుడు. కోనేటి అంజయ్య జిల్లా ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలి

వయనాడు వరద బాధితుల విరాళాల సేకరణసీపీఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

కేరళ రాష్ట్రం వయనాడులో కొండ చేరియలు కూలి వరదలలో మరణించిన సంఘటన జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,పట్టణ కార్యదర్శి ఎం డి సలీం కోరారుమంగళవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణంలో కేరళ వయనాడు బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 350 మంది మరణించడం వేలాదిమంది క్షతగాత్రులు కావడం విచారకరమని అన్నారు క్షతగాత్రులను రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బలగాలు కృషి చేస్తున్నాయని అన్నారు ప్రాణ నష్టం ఆస్తి నష్టం సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన మానవత్వం కలిగిన ప్రతి వ్యక్తిపై ఉందని అన్నారు నల్గొండ పట్టణంలో అనేకమంది మానవత్వంతో విరాళాలు అందించినా వారందరికీ సిపిఎం పార్టీ తరఫున ధన్యవాదాలుతెలిపారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ ఉట్కూరు మధుసూదన్ రెడ్డి భూతం అరుణ తదితరులు పాల్గొన్నారు



## ఇల్లు కాలిన కుటుంబానికి నిత్యవసర వస్తువులు ఆర్థిక సాహాయం అందజేత



ఆదివాసీ నాయుకులు తంబల్ల రవి
ప్రజా గొంతుక ఆగస్టు 6 అశ్వారావుపేట నియజకవర్గ ప్రతినిధి

అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామంలో నివసిస్తున్నటువంటి నాగళ్ళ సీతమ్మ ఇల్లు అర్ధరాత్రి పూర్తిగా కాలిపోవడం జరిగింది అని విషయం తెలుసుకున్న ఆదివాసీ నాయుకులు తంబల్ల రవి 25 కేజీల బియ్యం,నిత్యవసర వస్తువులు,కొంత ఆర్థిక సాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జగదీష్,కారం నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఎం.టి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు వినతి..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్.ఎం.టి ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద కలిసి వినతిపత్రాన్ని అందజేసిన . ఉద్యోగులు.కొన్ని సంవత్సరాలనుండి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ఇండ్ల స్థలాల మంజూరు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యేను కోరారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో హెచ్.ఎం. టి ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ విషయాన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.టి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు లక్ష్మణ్, అంజయ్య, కుమార్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, ప్రకాష్, రాజశేఖర్, వెంకట నారాయణ, మధు, సుబ్రహ్మణ్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని టెక్స్టైల్స్ పార్క్ లో "మేర కులస్తులకు ఉపాధి అవకాశం కల్పించాలి"

మేర కులస్తుల సమస్యలపై ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతి సమర్పించిన మేర జేఏసీ సభ్యులు
వరంగల్, ఆగస్టు 06 (ప్రజా గొంతుక):



కుల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మేర కులస్తులను బీసీ-డి నుండీ బీసీ-ఎ లోకి చేర్చాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు వెం నరేందర్ రెడ్డి ని తెలంగాణ మేర జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంగ వెంకటరాజం, కో కన్వీనర్ లు దీకొండ ప్రకాశ్, కీర్తి జయంత్ మరియు వివిధ జిల్లా సభ్యులు రాయబారాపు కరుణాకర్, గూడూరు లవన్ కుమార్, నోముల ఈశ్వర్ మొదలగు వారు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, బీసీ ల కోసం పెద్ద పీట వేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, మరియు ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్ళుతానని తెలియజేశారు. అదే విందంగా రాష్ట్రంలోని మేర కులస్తులు వ్యవసాయం మీద కాకుండా బట్టలు కుట్టే పని వృత్తి మీదనే ఆధారపడి జీవిస్తున్నారని కాబట్టి బీసీ-డి నుండి బీసీ-ఎ లోకి మార్చాలని ప్రభుత్వానికి మనవి చేశారు. అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థాయిలలో మేర కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పరంగా ఎకరూపత బట్టలు కుట్టే టెండర్లు మేర కులస్తుకే ఇవ్వాలని, రాష్ట్రంలోని టెక్షైల్స్ పార్క్ లో మేర కులస్తులకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలి



వయనాడు వరద బాధితుల విరాళాల సేకరణసీపీఎం
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

కేరళ రాష్ట్రం వయనాడులో కొండ చేరియలు కూలి వరదలలో మరణించిన సంఘటన జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,పట్టణ కార్యదర్శి ఎం డి సలీం కోరారుమంగళవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణంలో కేరళ వయనాడు బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 350 మంది మరణించడం వేలాదిమంది క్షతగాత్రులు కావడం విచారకరమని అన్నారు క్షతగాత్రులను రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బలగాలు కృషి చేస్తున్నాయని అన్నారు ప్రాణ నష్టం ఆస్తి నష్టం సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన మానవత్వం కలిగిన ప్రతి వ్యక్తిపై ఉందని అన్నారు నల్గొండ పట్టణంలో అనేకమంది మానవత్వంతో విరాళాలు అందించినా వారందరికీ సిపిఎం పార్టీ తరపున ధన్యవాదాలుతెలిపారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ ఉట్కూరు మధుసూదన్ రెడ్డి భూతం అరుణ తదితరులు పాల్గొన్నారు


## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఎన్నిక




ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజారాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రొయ్యల రాజురాష్ట్ర కమిటీ సభ్యుడు గోల్కొండ కుమార్
వరంగల్, ఆగస్టు 06 (ప్రజా గొంతుక):

వరంగల్ జిల్లా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రొయ్యల రాజు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గోల్కొండ కుమార్ లు హాజరై సిపిఐ ఎంఎల్ లిబరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. సిపిఐ ఎంఎల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గా అక్కెనపల్లి యాదగిరి ని ఎన్నుకోవడం జరిగింది. స్టాలిన్ నగర్ గౌరవ అధ్యక్షుడి గా రవిరాకుల ప్రసంగి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ గా సిలువేరు సుస్మిత, బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ జిల్లా కన్వీనర్ గా జన్ను ప్రవీణ్, యువజన సంఘం జిల్లా నాయకులుగా జన్ను చిట్టి, బరిగెల సుబ్బు, జన్ను అఖిల్, గీసుగొండ మండల కన్వీనర్ గా కంది రవి, సంగెం మండల కన్వీనర్ గా పోలేబోయిన శ్రీనివాస్, వరంగల్ మండల కన్వీనర్ గా పట్టెం మొగిలి కాశిబుగ్గ ఏరియా కార్యదర్శిగా ఎనుగంటి రాజలింగం, పర్వతగిరి మండల కన్వీనర్ గా ఎస్ కె పాష, నర్సంపేట మండల కన్వీనర్ గా శివకుమార్, వర్ధన్నపేట మండల కన్వీనర్ గా సత్యం, ట్రాలీ అండ్ ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా కన్వీనర్ గా కానుగంటి రాజు, ఆటో జిల్లా కన్వీనర్ గా గౌస్ పాషా లను ఎన్నుకోవడం జరిగింది.

## ప్రతి జర్నలిస్టు కు అక్రిడేషన్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా. నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్.ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది.ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ - 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్ నగర్ చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే,జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది.వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు.తగిన వివరణ,సమర్థన లేకుండా మిగ తావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడంచెల్లదు.రెండు నెలల్లో పారదర్శక,హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి'అని ఆదేశించింది.

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా ప్రొ:జయశంకర్ జయంతి వేడుకలు



ఇల్లందకుంట మండలం టేకుర్తి ఆదర్శ పాఠశాల లో ప్రొ:జయశంకర్ జయంతి వేడుకసమావేశంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్.కె.శ్రీ ధర్ బాబు . .ప్రొ:జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రొ:జయశంకర్ గారి జీవితం .తెలంగాణ ఏర్పాటు కు వారి కృషిని గూర్చి ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపాల్ . స్పెషల్ ఆఫీసర్.దివ్య టేకుర్తి పంచాయతీ సెక్రటరీ సురేష్. ఉపాధ్యాయబృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల హక్కులు కాలరాస్తున్న యాజమాన్యం

ఉద్యోగ ఒత్తిడిలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు...
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఆర్డినరీ ట్రిప్పులు ఎక్స్ప్రెస్ చార్జీలు.డిపోలో అధికారులు తీరుతో విసుగు చెందుతున్న కార్మికులుఉద్యోగుల వాట్సప్ గ్రూపుల్లో బెదిరింపులుమధిర డిపోలో తీరు మార్చుకొని ఆ అధికారి దళిత మహిళా కార్మికుల పై దౌర్జన్యం చేసిన సూపర్ వైజర్ పై చర్యలు శూన్యంమహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము ఆర్టీసీ కార్మిక వర్గాలనే ఆందోళనకు గురిచేస్తుంది,ఒకవైపు ప్రభుత్వ లక్ష్యాలను చేరుకొనేందుకు ఆర్టీసీ యాజమాన్యం తీసుకునే చర్యల వలన ఆర్టీసీ కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు,గతంలో ఎన్నడూ ఇటువంటి ఇబ్బందులు పడలేదని బాధాతప్త హృదయాలతో నిట్టూరుస్తున్నారు, విడవమంటే పాము కోపం కరవమంటే కప్పకు కోపం అన్న చందంలో ఇనుప చట్రంలో పోకముక్కవలె కఠిన పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు, ప్రభుత్వ పెద్దల మన్నల్ని పొందటం కోసం అధికారులు తీసుకునే కఠినమైన చర్యల వలన దిగువ స్థాయి సిబ్బంది మనోవేదనకు గురవుతున్నారు, ఆర్థిక రాబడే ధ్యేయంగా ఆర్డినరీ సర్వీసులకు రంగులేసి ఎక్స్ప్రెస్ బోర్డులు పెట్టి అధిక చార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికుల నడ్డి విరుస్తున్నారు, అదేమని ప్రశ్నించిన ప్రయాణికులకు ప్రభుత్వం అధనపు బస్సులు కేటాయించట్లేదని ఏమి చేయమంటారని ఎదురు ప్రశ్నించడం కోసమెరుపు, మరోవైపు డిపోల్లో అధికారులు వాట్సప్ గ్రూపుల్లో టార్గెట్లు విధిస్తూ కార్మికులను భయపెట్టిస్తూ పనులు చేయించుకోవడం ఏమిటని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు ఇటీవల మధిర డిపోలో దళిత మహిళా కార్మికులను ఉద్యోగం నుంచి తీసివేస్తానని భయపెట్టి పలుగు పారచేత రెండు మీటర్ల గుంటలు తీయించిన సూపర్వైజర్ పైన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దళిత జాతి పైన ఉన్నత కులాల అధికారుల తీరుకు కు నిదర్శనం అని పలువురు దళిత సంఘాల నాయకులు బాహాటంగా విమర్శిస్తున్నారు కాగా కొన్ని బస్సులు అగ్రిమెంట్ కాల పరిమితి ముగిసి సి ఓ కి వెళ్ళగా వాటి స్థానములో బస్సులు లేకపోవడం వల్ల ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడపలేకపోతున్నారని మరోవైపు మూడవ లైన్ రైల్వే లైన్ నిర్మాణ పనులు కోసమై పలు రైళ్ళను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసిన విషయం పాఠకులకు విధితమే, అసలే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు లేకపోవడం ఒక ఎత్తయితే దక్షిణ మధ్య రైల్వే పలు రైల్లును దారి మళ్ళించటం ఆర్టీసీకి ఇబ్బందికరంగా మారింది ఇదే అదునుగా ఆర్డినరీ సర్వీసులు ఎక్స్ప్రెస్ సర్వీసులకు తేడా లేకుండా యాజమాన్యం బస్సులు ఎక్కడిపడితే అక్కడ అప్పకపోతే చర్యలు తీసుకొంటామంటూ మెసేజ్ లు పెట్టడం ఏమిటని పలువురు కార్మికులు చర్చించు కొంటున్నారు, ఎక్సప్రెస్ లు ఎక్కడ పడితే అక్కడ ఆపుతుండడం ఉండటం వల్ల ప్రయాణికులు తమ విలువైన సమయాలను కోల్పోవాల్సి వస్తుందని అంటున్నారు, గతంలో ఆర్టీసీ కార్మికుల హక్కులను కాపాడటానికి వివిధ హక్కుల సంఘాలు పనిచేసేవి, గత ప్రభుత్వం ఈ హక్కుల సంఘాలను రద్దు చేయడం ద్వారా ఆర్టీసీ యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వల్ల ఆర్టీసీ కార్మిక సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.. దీని ఫలితంగా ప్రశాంతంగా ఉద్యోగాలు చేసుకొనే ఆర్టీసీ కార్మికులు రక్త పోటు చక్కెర వ్యాధులకు గురవుతున్నారు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయలేకపోవటం కూడా ప్రధాన చర్చకు తావిస్తుంది.ఉచిత బస్సు ప్రయాణ పథకము మహిళలకు మేలు చేస్తున్నప్పటికీ అనేక వ్యవస్థల అసమతుల్యంలో ఆర్టీసీ అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల మధిర డిపోయ ఆరోపణలు ఎదుర్కొంటువైౌ, ఇప్పటికైనా ప్రభుత్వం గమనించి ఆర్టీసీ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించే అధికారుల పట్ల చర్యలు తీసుకుని ఆర్టీసీ కార్మికుల హక్కులను రక్షించాలని ప్రజలు కార్మికులు ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు.

# స్వచ్ఛదనంతో కాలనీలు పరిశుభ్రత

వినాయక్ నగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం మంగ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛతనంతోనే కాలనీలు పరిశుభ్రంగా ఉంటాయని వినాయక్ నగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం మంగ అన్నారు. మంగళవారం వాజ్పేయి నగర్ లో స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక్ నగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం మంగ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఐదు రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐదు రోజులు కాలనీలో,ర్యాలీలు నిర్వహించాలనీ, నీటి నిల్వ ప్రాంతాలు వీధి కుక్కలను ఇంకుడు గుంతలను మొక్కలు నాటు ప్రదేశాలను ఫీవర్ సర్వే ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇంటింటికి తిరిగి సామూహిక ప్రదేశాలలో ఇంకుడు గుంతలు గుర్తించడం, ఉపయోగించుటకు అవగాహన కల్పిస్తామన్నారు.నీటి నిల్వ ప్రదేశాలు, చిన్నపాటి గుంతలు, మురికి కాలువలు, నీటి నిల్వను పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించాలి. వనమోత్సవం కార్యక్రమము ప్రభుత్వ కార్యాలయాలు, సామూహిక ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం ఇంటింటికి మొక్కలు పంచే కార్యక్రమం జరుగుతుందన్నారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు అన్నింటిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రమాదేవి,సంధ్య రాణి, ఆశ వర్కర్లు ఝాన్సీ, జ్యోతి, స్వరూప,సరిత, యక లక్ష్మి, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవి వీడ్కోలు ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమం.

ముఖ్యఅతిథిగా హాజరైన యం ఎల్ సి తాతా మధుసూదన్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జడ్పిటిసి సభ్యుల పాలకవర్గ పదవీ వీడ్కోలు సభ జడ్పీ సీఈవో వినోద్ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఘనంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ని జడ్పిటిసి ఎంపీపీ సభ్యులను జిల్లా పరిషత్ సిబ్బంది మెమొంటోళ్లు అందజేసి ఘనంగా సత్కరించారు, అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జడ్పిటిసి సభ్యులను సత్కరించారు, అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్ లో జిల్లా పరిషత్ ఉద్యోగులను ఐదు సంవత్సరాలు పాటు పదవికి వన్నె తెచ్చే విధంగా సహకరించినందుకు వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉద్యోగులు, జడ్పిటిసిలు ఎంపీపీలు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల వివిధ హోదాల్లో ఉన్న అధికారులు తదితరులు హాజరైనారు.

# ఖనిజ సంపద ని దోచుకోనేదుకే ఆదివాసుల మీద దాడులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం న్యూడెమోక్రసీల అగస్టు-9 ప్రపంచ ఆదివాసీ పోరాట దినం సందర్భంగా అగస్టు 1 నుండి 9 వరకు సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు లక్ష్మీదేవి పల్లి మండలం గంగమ్మ కాలనీలో సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి అధ్వర్యంలో సభ నిర్వహించటం జరిగింది.జిల్లా కమిటి సభ్యుడు ఉప్పరబోయిన రాంమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా నాయక్ మాట్లాడుతూ.తరతరాలుగా అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నా ఆదివాసులపై నేటి భారత ప్రభుత్వం నూతన అటవీ చట్టాల సవరణ పేరుతో ఆదివాసీ ప్రజానీకాన్ని అడవుల నుండి కాలి చేపించాలనే ఉద్దేశంతో ఆదివాసీలపై దాడులు నిర్వహిస్తుందని అనేక రకాల ఖనిజ సంపదను దారాదత్తంగా బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకే ఈ దాడులు జరుపుతుంది వివిధ రకాల పేర్లతో ఆదివాసులపై జరుగుతున్న దాడులను తక్షణం నిలిపివేయాలని వారు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సాగు పట్టాలు ఇవ్వాలని ఇతర రాష్ట్రల నుండి తెలంగాణ ప్రాంతంలో వచ్చి జీవనం సాగిస్తున్న ఆదివాసులను గుర్తించి ఆధార్ కార్డు, రేషన్ కార్డులు,పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆదివాసీల జీవన విధానాలను కాపాడాలని వారి హక్కులకు భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగరాజు,మడకం జోగ,రాజు,బాలరాజు,సోడి దేవా, మడకం నంద,కుంజం కన్నరావు, మడకం మార్,మడకం దేవా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నేతలు నల్లపిల్లులు.. అంతటి మల్లేష్ సంచలన వ్యాఖ్యలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీజేపీ నేతలు నల్లపిల్లుల్లా ప్రతి మంచి పనికి అడ్డం పడుతున్నారని, వారు రాష్ట్రానికి చేసిందేమో లేదని, పదేండ్లు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ నేత అంతటి మల్లేష్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం విదేశీ పర్యటనపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడానికి సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు సహా అధికారుల బృందం విదేశీ పర్యటన చేస్తుందని, ఇందులో కాగ్నిజెంట్ విస్తరణతో తొలి సక్సెస్ సాధించిందని, టైర్ టు సిటీలో కూడా కాగ్నిజెంట్ బ్రాంచ్‌లు ఏర్పాటు చేసేలా ఒప్పందం జరిగిందని తెలిపారు. గత సర్కార్ కాకిలెక్కలతో కోట్ల రూపాయలను దోచుకుందని, గత సీఎం ఎప్పుడైనా పెట్టుబడుల కోసం విదేశీ పర్యటన చేశారా అని ప్రశ్నించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాది రాయి వేస్తే, బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ఉపాధి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని స్పష్టం చేశారు. ఇక బీజేపి రాష్ట్రానికి చేసింది ఏమి లేదని, కేంద్రం పదేండ్లు ఒక్కపైసా కూడా ఇవ్వలేదని ఆరోపించారు. స్కిల్ యూనివర్సిటీ పేరుతో భూదందా చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపణలు చేస్తున్నారని, భూ దందాలకు కేరాఫ్ అడ్రస్ బీజేపి అని ఆయన విమర్శించారు. బండి సంజయ్, కిషన్ రెడ్డిలు కేంద్రమంత్రులుగా వుండి ఏం లాభం లేదని, ఒకవైపు కులగణన చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తూనే.. మరోవైపు లోకల్ బాడీలకు కేంద్ర నిధులు రాకుండా చేస్తున్నారని ఆరోపిస్తున్నారని, బీజేపీ నేతలు స్టాండ్ లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక బీజేపీ నేతలు నల్ల పిల్లులు అని చెబుతూ.. ప్రతి మంచి పనికి అడ్డం పడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ, ఆంధ్ర అనే ఆలోచన లేకుండా ఆహ్వానిస్తున్నారని, ప్రాంతీయ తేడాలు లేకుండా ఏ స్టేట్ వారైనా తెలంగాణకు రావచ్చని, అమెరికాలో వున్న తెలుగు వాళ్ళ కంపెనీలు రాష్ట్రానికి రావాలని కోరుతున్నారని కాంగ్రెస్ నేత అంతటి మల్లేష్ తెలియజేశారు.



# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ టౌన్



జగిత్యాల జిల్లా కేంద్రంలోఆచార్య శ్రీ కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ,జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంతసురేష్ ,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డిఈ సందర్భగా మాట్లాడుతూతెలంగాణ ఉద్యమం కోసం,ఉద్యమ భావజాల కోసం ప్రసరణ కోసం తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారుజయశంకర్ సార్ యాదిలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఆయన ఆశయాలకు అనుగుణంగా సమర్థమంతమైన పాలన అందించిన ఏకైక వ్యక్తి మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారుఈ కార్యక్రమంలో రాయికల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,రాయికల్ పట్టణ అధ్యక్షుడు అనిల్,కౌన్సిలర్లు దేవేందర్ నాయక్,ఆవారి శివకేసరి బాబు,శ్రీధర్ రెడ్డి,కన్నాక మహేందర్,మహేష్ గౌడ్, ఏ ఎం సి మాజీ చైర్మన్ నాగేశ్వర్ రావు,వైస్ చైర్మన్ ఆసిఫ్,రాయికల్ మండల ఉపాధ్యక్షుడు సాగర్ రావు,మండల నాయకులు సురేందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ నాగరాజు,మాజీ సర్పంచ్లు బుర్ర ప్రవీణ్ గౌడ్,మల్లారెడ్డి,గంగారాం, నాయకులు శీలం ప్రవీణ్,వెంకటేశ్వర్ రావు,దామోదర్ రావు,దయ్యాల మల్లారెడ్డి,తుమ్మ గంగాధర్,అమీన్ భాయ్,నక్క గంగాధర్,శంకర్,పూదరి శ్రీనివాస్,బాలే చందు,నరేష్, ప్రణయ్,ప్రతాప్,భరత్,మనోజ్,సన్నీ మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ)

అనుముల మండలం ( హాలియా మున్సిపాలిటీ) : నల్లగొండ పట్టణం మునుగోడురోడ్డు జి .యల్ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షుడు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి జిల్లా ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు నల్లగొండ జిల్లా ఫోటో %డ% వీడియో గ్రాఫర్ల నూతన కార్య వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగాజిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పసుపులేటి కృష్ణను ఎమ్మెల్సీ శాలువాతో ఘనంగా సత్కరించి,అభినందించారు. అలాగే ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులను కూడా శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అసోసియేషన్ వారు ఈ ప్రమాణమహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కి మొదటగా స్వాగతం పలికి,తదనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి,మేమౌంటును బహుకరించారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపర్తి శ్రీనివాస్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర కోశాధికారి శైలేందర్,గౌరవాధ్యక్షులు శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి పుట్ట మోహన్ రెడ్డి, కోశాధికారి భాస్కర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, అభిమన్యు రెడ్డి, భూపాల్, పున్న రామకృష్ణ,మరియు కార్యవర్గ సభ్యులు,వీరితోపాటు ఉమ్మడి అనుముల మండలం అధ్యక్షులు నడ్డి మల్లేష్ గారు, ప్రధాన కార్యదర్శి గడ్డమీద నాగార్జున కోశాధికారి లింగాల సైదులు,గౌరవ సలహాదారులు, ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.








# బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన జర్నలిస్టుల నిరసన దీక్షకు సంఘీభావం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్




జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం చేస్తున్న నిరసన దీక్షకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన సంఘీబావం ప్రకటించిన జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంతసురేష్ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ :తాను ఎమ్మెల్యేగా ప్రాతినిద్యం వహించిన కోరుట్ల నియోజకవర్గంలో తన వంతుగా ప్రతి మండలంలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయని పేర్కొన్నారు.గతంలోనే అప్పటి తమ పార్టీ ప్రజాప్రతినిధులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించామని,జగిత్యాల పాత్రికేయులకు ధరూర్ క్యాంప్ లోనే ఇవ్వాలని స్పష్టం చేశామన్నారు.అప్పటి మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి కేటీఆర్ లకు సైతం ఇళ్ల స్థలాల అంశం దృష్టిలో ఉంచామన్నారు.సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సైతం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నమని, జగిత్యాల జర్నలిస్ట్ లకు ధరూర్ క్యాంప్ లోనే అవకాశం ఇవ్వాలనే డిమాండ్ ను పార్టీలకు అతీతంగా వచ్చి విజ్ఞప్తి చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని కోరారు.దావ వసంతసురేష్ మాట్లాడుతూ :కోరుట్ల శాసనసభ్యులు అడగకముందే అక్కడి ప్రాంత జర్నలిస్ట్ లకు ఇళ్ల నిర్మాణం చేయించి ఇచ్చారాన్నారు. మీడియా అనేది ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభం అని,ప్రజాహితం కోరే మీడియపై కక్ష్య పూరిత వైఖరి సరికాదన్నారు.నీడ కోసం గోడు వెళ్ళబోసుకుంటే కాలయాపన చేస్తూ,నోటి కాడి బుక్కను ఎత్త గొట్టే ప్రయత్నం చేశారని,అది ఎవరో మీడియా సోదరులే ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్ట్ లు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించిన విలేకరులు నేడు రోడ్డుపై కూర్చోవడం విచారకరం అన్నారులోక బాపురెడ్డి మాట్లాడుతూ: జర్నలిస్ట్ లు చేసే పోరాటంలో న్యాయం ఉందన్నారు ప్రజలకు,ప్రభుత్వంకు వారధిగా ఉండే జర్నలిస్ట్ లకు ముప్పై ఏళ్లుగా ఇళ్ల స్థలాలు రాకపోవడము విచారకరం అన్నారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఆలోచన చేసీ జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో రాయికల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,రాయికల్ పట్టణ అధ్యక్షుడు అనిల్,కౌన్సిలర్లు శివకేసరి బాబు,శ్రీధర్ రెడ్డి,కన్నాక మహేందర్,మహేష్ గౌడ్, ఏఎంసి మాజీ ఛైర్మన్ నాగేశ్వర్ రావు,వైస్ ఛైర్మన్లు ఆసిఫ్,బర్కం మల్లేష్,రాయికల్ మండల ఉపాధ్యక్షుడు సాగర్ రావు,మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్,గంగారాం,మల్లారెడ్డి, నాయకులు శీలం ప్రవీణ్,సురేందర్ నాయక్,వెంకటేశ్వర్ రావు,పడిగెల గంగారెడ్డి,దయ్యాల మల్లారెడ్డి,తుమ్మ గంగాధర్,తాండ్ర సుధీర్,రిజ్వాన్,సదానందం,నక్క గంగాధర్,పూదరి శ్రీనివాస్,బాలే చందు,ప్రణయ్,ప్రతాప్,భగవాన్ రాజ్,మనోజ్,సన్నీ మరియు నాయకులు,బిఆర్ఎస్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వక కలిసిన ఇల్లందు నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు పట్టణం గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్న వార్డులు గత ఎలక్షన్ లో ఇల్లందు మునిసిపాలిటీలో కలిసినందున వాటి అభివృద్ధికి సహకరించాలని నేడు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ ని కలిసిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు. భారీ వర్షాలతో మట్టి రోడ్లు ఉన్న దగ్గర బురదమయమయి ప్రజలు నడవలేని పరిస్థితిలో ఉన్నట్లు కలెక్టర్ కి తెలియజేశారు.సాధ్యమైనంత త్వరగా డి.ఎం.ఎఫ్.టి నిధులు కేటాయించవలసిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పట్టణ అభివృద్ధి కి ప్రభుత్వం తరఫున అందించే ప్రతి సహాయం అందిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సార్ జయంతి

## మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో




ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఆగస్టు /6

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన గొప్ప మేధావి ఆచార్య జయశంకర్ అన్నారు, తన అనుభవాన్ని మొత్తం తెలంగాణకు ధారపోసి రాష్ట్ర ఏర్పాటుకు ముందే అన్ని రంగాల్లో మన రాష్ట్రానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును వీక్షించిన స్వాప్నికుడు జయశంకర్ సార్ అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింబా సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో ఓదెల మండల వాసులు సందడి

### ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన దర్శక నిర్మాతలు ప్రకృతి పరిరక్షణ సందేశంతో రూపొందించిన సింబా సినిమా ప్రీ రిలీజ్ వేడుకలు హైదరాబాదులో అంగరంగ వైభవంగా జరిగాయి . జీలకుంట వాసి దాసరి రాజేందర్ రెడ్డి నిర్మాణ భాగస్వామ్యంతో ఓదెల దర్శకుడు సంపత్ నంది మార్గదర్శకత్వంలో రూపొందిన సింబా సినిమా ఈనెల తొమ్మిదో తేదీన థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రి రిలీజ్ వేడుకల్లో రాజకీయ,చలనచిత్ర రంగాలకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొని సందడి చేశారు.మాజీ రాజ్యసభ సభ్యులు సంతోశ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దంపతులు ఈ వేడుకలలో పాల్గొనడం చిత్ర కథకు ఎంతో స్ఫూర్తిగా నిలిచింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణ అందరి ధ్యేయం కావాలన్నారు.ఈ సంద ర్భంగా నటి అనసూయ మాట్లాడుతూ.. " మంచి సినిమాలో నాకొక చక్కటి పాత్ర ఇచ్చి నందుకు దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. జగపతిబా బుతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఓ సరికొత్త కథతో తెరకెక్కిన చిత్రమిది. సంపత్ నంది ఈ స్క్రిప్ట్ ను అద్భుతంగా తీర్చిదిద్దారు. జగపతి బాబు వృత్తి నిబద్ధత చూసి ప్రేరణ పొందా" అన్నారు."అందరికీ కనువిప్పు కలిగేలా.. ఓవైపు వినోదం పంచుతూనే మరోవైపు మంచి సందేశమిచ్చే చిత్రం 'సింబా'. ఇది ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు" అన్నారు దర్శ కుడు సంపత్ నంది. సమాజానికి మంచి చేయాలని..ఏదైనా తిరిగి ఇవ్వాలని ఈ చిత్రం చేశాం. ఈ కథ అందర్నీ ఆలో చింపజేస్తుంది" అన్నారు.జీలకుంట మాజీ సర్పంచ్ పత్తి సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమానికి పొడిగింపు గా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తమ గ్రామం నుండి ప్రారంభించాలని కోరారు. అధ్యంతం ఆసక్తికరం గా వినోద భరితంగా సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓదెల మండల ప్రజలు తమ ప్రాంతానికి చెందినవారు నిర్మించి దర్శకత్వం వహిస్తున్న సింబా సినిమా ముందస్తు విడుదల వేడుకలలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వలిగొండలో స్వచ్ఛధనం. పచ్చదనం



వలిగొండ ఆగస్టు 6 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో రెండవ రోజు మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ పిఎస్ జిపి ఎంప్లాయిస్ జడ్పిహెచ్ఎస్ ఎంపిపిఎస్ హెచ్ఎం వెటర్నరీ డాక్టర్స్ వి బి కే ఏ ఏ పీ.సి చైర్మన్ పాల్గొనడం జరిగింది

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో

## "పాల్గొన్న ఏనుమాముల సీఐ"

14వ డివిజన్ బాలాజీ నగర్ లో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య తో కలిసి మొక్కలు నాటిన ఏనుమాముల సీఐ పులి రమేష్



వరంగల్, ఆగస్టు 06 (ప్రజా గొంతుక):గ్రేటర్ వరంగల్ నగరంలోని వర్ధన్నపేట నియోజకవర్గం ఏనుమాముల 14వ డివిజన్ బాలాజీ నగర్ లో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏనుమాముల సీఐ పులి రమేష్ పాల్గొని స్థానిక కార్పొరేటర్ సులోచన సారయ్యతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం సీఐ పులి రమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత అనేది ప్రతీ ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డివిజన్ లోని ప్రతీ ఒక్కరూ.. విరివిరిగా మొక్కలు నాటి కాలుష్య రహితంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పురాణం రవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మునిసిపల్ జమాన్ లు రామకృష్ణ, హరీష్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో జయశంకర్ జయంతి వేడుకలు



వలిగొండ ఆగస్టు 6 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ పిఎస్ జిపి ఎంప్లాయిస్ జెడ్పిహెచ్ఎస్ ఎంపీపీ ఎస్ఎంఎస్ వెటర్నరీ డాక్టర్స్ వి బి కే ఎస్ ఏ పి సి చైర్మన్ పాల్గొనడం జరిగింది

## విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని విజేత డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ని పురస్కరించుకొని మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్ మాట్లాడుతూ జీవితాన్ని తెలంగాణ బతుకు బాటగా మార్చిన తెలంగాణ దార్శనికులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. స్వేచ్ఛగా తిరిగే బాట కోసం తిరుగుబాటు చేసిన ఉద్యమ గళం గద్దరన్న యాదిలో అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విజేత డిగ్రీ అధ్యాపక తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో విజేత డిగ్రీ కళాశాలలో జీవితాన్ని తెలంగాణ బతుకు బాటగా మార్చిన తెలంగాణ దార్శనికులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ..స్వేచ్ఛగా తిరిగే బాట కోసం తిరుగుబాటు చేసిన ఉద్యమ గళం గద్దరన్న యాదిలో కార్యక్రమంలో నివాళులు తెలియజేస్తున్న విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ గారు మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు..బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్, కోశాధికారి పూజర్ల సామెల్ కిరణ్ కి ఘనంగా సన్మానం



సన్మానిస్తున్న సూర్యాపేట రూరల్ కమిటీ సభ్యులు అధ్యక్షులు జి, సొలోమోన్ రాజు, ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్రహం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్థానిక సూర్యపేట అంజనపురి కాలనీ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ జిల్లా ట్రెజరర్ రెవరెండ్ పూజర్ల సామెల్ కిరణ్ కి ఘనంగా సన్మానించిన సూర్యాపేట రూరల్ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులుసూర్యాపేట రూరల్ అధ్యక్షుడు జి సొలోమోను రాజు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నూతన కమిటీకి ఎన్నికైన మీసాల గోవర్ధన్ అలాగైన పూజర్ల సామెల్ కిరణ్ నీ కమిటీ తరఫున సన్మానించడం చాలా సంతోషంగా ఉందని జిల్లాలో ఉన్న క్రైస్తవుల నీ పాస్టర్లని ఒక మంచి మార్గంలో దైవికంగా నడిపించే కమిటీ అని అన్నారు. జిల్లా అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ కోశాధికారి పూజార్ల సామెల్ కిరణ్ మాట్లాడుతూ సూర్యాపేట రూరల్ కమిటీ మమ్ములను సన్మానించడం ద్వారా ఇంకా మాపై బాధ్యత పెరిగిందని వారన్నారు మాకు ఇచ్చిన ఈ బాధ్యతకు తగినట్టుగా జిల్లాలో ఉన్న క్రైస్తవుల కోసం పాస్టర్ల కోసం క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జి, సల్మాన్ రాజు, ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, కె, కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్రహం, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, సభ్యులు రాబర్ట్, తదితరులు పాల్గొన్నారు

## రాజకొమురయ్య చూపు సజీవం...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం మడక గ్రామ నివాసి అయిన రాజకొమురయ్య మంగళవారం మృతి చెందారు వారి కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో,కరీంనగర్ ఎల్ వి పి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య దేవేంద్ర,కుమారులు కోడండ్లు భారత్,శైలజ.అనీల్,కావేరి, సహకరించిన మడక మాజీ సర్పంచ్ మేడగోని కొమురయ్య సాగల జగదీశ్ దాసరి.శంకర్ లకు,ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం,అల్లం సతీష్ ,క్యాతం వెంకటేశ్వర్లు,డాక్టర్ వెంకటేశ్వర్లు,మేరుగు సారంగం మరియు సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,, పృథ్వీరాజ్,నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## స్వచ్ఛ భారత్ స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం// పెద్దవూర మండలం//



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంపెద్దవూర మండలం పాల్తితండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు ప్రాథమిక పాఠశాల అంగన్వాడి ఆవరణ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాలతో స్వచ్ఛ భారత్ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందిఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సుశీల మేడం, స్కూల్ టీచర్ జ్యోతి మేడం ,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ విలేజ్ వీ వో ఏపాల్తి శంకర్ నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్తి హరిలాల్ గ్రామ బిల్ కలెక్టర్ పాల్తి రాజరావు నాయక్, మల్టీపర్పస్ వర్కర్ పకిర నాయక్ దేగవత్ మంగ్త నాగు గ్రామ ఆరోగ్య ఆశ వర్కర్ పద్మ, గారు అంగన్వాడీ టీచర్స్ సరోజ శారద విజయ, మహిళా సంఘం అధ్యక్షురాలు పాల్తి మంజుల నెనవత్ పులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమ నేత

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి అని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా విరజిల్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేవల్లి తిరుపతి, మున్సిపల్ కమిషనర్ శోభ శంకర్, తో పాటు కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు. స్వచ్ఛదనం పచ్చదన0లో భాగంగా చైర్ పర్సన్ కమీషనర్ గారు శాస్త్రినగర్ ఆరేపల్లి లో మంచినీటి ట్యాంకులను సిబ్బందించే శుభ్రం చేయించి, క్లోరినేషన్ చేయించారు. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రభుత్వాలు మారిన ఉపకార వేత(నా)లు తీరావా..?

రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం//




ఫీజులు విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజునల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ : తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలు,ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు అన్నారు.నల్గొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షత నాగార్జున సాగర్ యూత్ హాస్టల్ లో జరిగింది.ఈ సందర్భంగాఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజులి మాట్లడతూ గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి.కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019- 2020 - 800 కోట్లు, 2020-2021 -2356 కోట్లు,2021-2022 - 2100.43 కోట్లు, 2022-2023 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయి.ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో వుండే విద్యార్థులను నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది. విద్యార్థులకు అందించవలసిన నోట్ బుక్స్, బట్టలు దుప్పట్లు నేటి కి ఇవ్వకపోవడం తో సంక్షేమం కాస్త సం (క్షామం)గా మారింది. రాష్ట్రంలో గురుకుల పాఠశాలు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల , ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం కలగానే మారింది అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచుతున్నామని పత్రిక ప్రకటనలు ఇచ్చి జివో విడుదల చేయడం మరిచారు.మార్పుకావాలి కాంగ్రెస్ రావాలి అని గోప్పలు చెప్పుకుంటూన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆపి వేసేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. భవిష్యత్తులో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యార్థులతో కలిసి యాత్రలు చేసి ప్రభుత్వానికి కని విప్పు కలిగించే విధంగా భవిష్యత్తులో. ఈ యాత్రలు వుంటాయి. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటాలకు పిలుపు నివ్వడం జరిగింది.అధే విధంగా బకాయి లో వున్నా మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని లేనిపక్షంలో బలమైన విద్యార్థి ఉద్యమాలకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్,కోరె రమేష్,రమావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వేంకటేష్, హర్షవర్ధన్,ముస్కు రవిందర్, జగన్ ,చందు, వీరన్న, ప్రసన్న సంపత్ , సన్ని, ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు

# జయశంకర్ జయంతి,గద్దర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన...

జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్
ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి మరియు ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని పుట్టుక నీది చావు నీది బతుకంతా తెలంగాణది అని ఎలువెత్తి చాటి వేలాది మంది ఉద్యమకారులను చైతన్యపరిచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేలా చేశారని తెలంగాణ తొలి , మాలి దశ ఉద్యమంలో వారి పాత్ర కీలకమని అన్నారుప్రజానౌక గద్దర్ పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణ మా అని నినదించిన ఉద్యమ గొంతుక , జనగళంగా నిలిచి వ్యక్తి గద్దర్ అని కొనియాడారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత కొన్ని సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారులందరికీ న్యాయం జరగాలని వారికి సంక్షేమం అందాలని అనేక రకాలుగా శాంతియుతంగా పోరాటాలు చేస్తున్నామని తెలిపారుతెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మరియు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,కృషి చేయాలని కోరారు వారి నాయకత్వంలో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నామని ఉద్యమకారులు తెలిపారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , పెద్దపెల్లి జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ , జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ ,చిలువేరు సుధాకర్ , లలిత ఠాగూర్ , గొట్టపర్తి వెంకటక్క , బుర్ర ధనుంజయ్ , కంకట్ శ్రీనివాస్ , పత్తిపాక తిరుపతిరెడ్డి , కే సాగర్ రెడ్డి , పోసాని శ్రీనివాస్ యాదవ్ , దాసరి రామస్వామి , మద్దెల పోషాలు , ఎల్లయ్య , గట్టు రామ్ , దామ సదయ్య తదితరులు పాల్గొన్నారు

# రామగుండం నగరంలో తనిఖీలు నిర్వహించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



నగరంలో రోడ్లపై ఉన్న గుంతలను ఆగస్టు 9 లోపు పూడ్చి వేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో పర్యటిస్తూ రోడ్ల పై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. రామగుండం నగరంలోని చల్లపల్లి రోడ్డు బస్టాండ్ కళ్యాణ్ నగర్ తదితర ప్రాంతాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రోడ్లపై ఉన్న గుంతలను వెట్ మిక్స్, డస్ట్ తో పూడ్చి వేయాలని, ఆగస్టు 9 నాటికి నగరంలో ఎక్కడ రోడ్ల పై గుంతలు పూడ్చకుండా ఉండవద్దని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద రెండవ రోజు నిర్దేశించుకున్న నీటి వనరుల పరిశుభ్రత, ఇంకుడు గుంతల నిర్మాణం కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నగరంలోని నీటి ట్యాంకర్లను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా క్లోరినేషన్ చేయాలని కలెక్టర్ సూచించారు. త్రాగు నీటి సరఫరా నాణ్యత పరీక్షలు రెట్టింపు చేయాలని, నేటి సరఫరా యొక్క సోర్స్, మిడ్ పాయింట్, ఎండ్ పాయింట్లు లో నాణ్యత పరీక్షలు నిర్వహించాలని , నగరంలోని బస్తీలు, ఎస్సీ ఎస్టీ కాలనీలను పర్యటించి త్రాగునీటి సరఫరా స్థితిగతులను తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. నగరంలో 300 చదరపు గజాల కంటే ఎక్కువ స్థలంలో ఉన్న భవనాలను గుర్తించి వాటికి తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నగరంలోని చెరువులు కుంటలను సంరక్షించి వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం నగరంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం చేయడానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

విద్యార్థులు జయశంకర్ సార్ మార్గంలో నడవాలి
ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్జి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ చేసిన త్యాగం మరువలేనిదని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ,కళాశాల ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గడ్డం రామయ్య, ఏటిపి అనురాగిణి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొత్తపల్లి జయశంకర్ సార్ ఉద్యమకారుడు నుండి మహోపాధ్యాయుడు దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయువుపట్టుగా నిలిచి అందరి హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని విద్యార్థులకు తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జయశంకర్ సార్ జీవించారని తెలిపారు. విద్యార్థులందరూ ఆచార్య జయశంకర్ సార్ సూచించిన మార్గంలో పయనించి, గొప్ప చదువులు చదివి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



126 సర్వే నెంబర్లు ఆక్రమించిన భూములను ఉద్యమకారులకు పంచాలి
ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు నివాళులు అర్పించిన
తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీజేఎస్ నాయకులు కుంట్ల ధర్మార్జున్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రము లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను ఐక్యం చేయడంలో ఆయన ఆలోచన విధానం సైద్ధాంతిక స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కలను చూడకుండానే ఆయన మన నుంచి దూరం కావడం బాధాకరమన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినప్పటికీ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ప్రజాయుద్ధనాక గద్దర్, ప్రొఫెసర్ జయశంకర్ ల ఆశయ సాధనకు కృషి చేయడమే మనం వారికి ఇచ్చే నివాళి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 126 సర్వే నెంబర్లలో పెద్దలు ఆక్రమించిన భూములను ఉద్యమకారులకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు కందుల రమేష్, నాయకులు దొండ శ్రీను, గోవర్ధన్, అంజయ్య, మీర్ అక్బర్, విజయ్, సికిందర్, బాబా, లింగరాజు, బత్తిని వెంకటేష్, భారీ ఖాన్, తన్నీరు వాసుదేవ్, గజ్జల వెంకట్ రెడ్డి, ఉన్న సత్యనారాయణ, రఫీ, శ్రీకాంత్, బొడ్డు శంకర్, కే లింగయ్య, కందిమల్ల శంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను సాధించాలి







అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి అదనపు కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.అనంతరం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని,స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్,కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా స్వచ్ఛదనం - పచ్ఛదనం నిర్వహణ...

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఈ ప్రోగ్రాం ను అధికారులు విజయవంతంగా అమలు చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ అమలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 5 న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామాల వారీగా ఇంచార్జిల నియామకం, ప్రత్యేక బృందాల ఏర్పాటు తదితర అంశాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ లక్ష్యాలతో ప్రభుత్వం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాలలోని వార్డులలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చుడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య శాఖ పంచాయతీరాజ్ శాఖ మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో నియమించిన ప్రత్యేక బృందాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని, స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని కలెక్టర్ , ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ , డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే రవీందర్, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి...

ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రు లలోనే అత్యధికంగా ప్రతి వాళ్ళు జరిగేలా చూడాలని కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ అన్నారు మంగళవారం కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ సుల్తానాబాద్ లోని 30 పడకల ఆసుపత్రి, పెద్దపల్లిలోని మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వివిధ రకాల వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లిలోని డయాగ్నస్టిక్ హబ్ ద్వారా రోగులకు నిర్వహిస్తున్న వివిధ రకాల వైద్య పరీక్షల అంశాన్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య తగ్గుతున్నాయని, వీటి పై వైద్య అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగాలని, జిల్లా స్థాయి ఆసుపత్రి అందుబాటులో ఉన్నందున క్రిటికల్ ప్రసవాల కేసులకు సైతం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా ఇక్కడ చికిత్స అందించాలని సంచాలకులు సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరగాలని, సకాలంలో టీకాలు అందజేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ నుంచి రిఫరల్స్ తగ్గిపోవాలని సంచాలకులు సూచించారు.ఆస్పత్రిలో అందుతున్న ఇతర వైద్య సేవలు వివరాలను తెలుసుకున్న సంచాలకులు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. డయాగ్నస్టిక్ హబ్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, రోగులకు చేస్తున్న ప్రతి పరీక్ష వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో సంచాలకులు మొక్కలు నాటారు. ఈ పర్యటనలో కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్ సునీత, డాక్టర్ సతీష్, డాక్టర్ రాజు ,డాక్టర్ తనూజ ,డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలి

వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో విరాళాలు సేకరించిన
సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్
వరంగల్, ఆగస్టు 06 (ప్రజా గొంతుక):



వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో మంగళవారం వయనాడ్ వరద బాధితుల కోసం వరంగల్ మండలం సెంటర్ లో సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లోని వ్యాపారస్తులను వరద బాధితులు ఆదుకోవాలని సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తూ.. కేరళలో జరిగిన ప్రకృతి విలయతాండవమని కేంద్ర ప్రభుత్వం స్పందించి జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని మండల కార్యదర్శి బుస్సా రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి కాసిం, సిపిఐ నాయకులు తళ్లపల్లి రాయల, మేడిది అశోక్, పరికరాల రమేష్, బచ్చల స్వప్న, కొయ్యిడ మనోహర్, బొల్లి సామల్, డి ఎంజాద్, లక్ష్మి, మల్లయ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన తాసిల్దార్ రమేష్ కు ఘన స్వాగతం

ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్

దేశిని స్వప్న కోటీ వైస్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో జమ్మికుంట కు నూతనంగా వచ్చిన తాసిల్దార్ రమేష్ బాబు స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి కౌన్సిలర్లు బొంగుని వీరన్న. ఎలగందుల స్వరూప శ్రీహరి. దేశిని రాధా సదానందం. కుదాడి రాజయ్య. మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డి చిలుముల రామస్వామి జక్కే సంపత్ పాల్గొన్నారు.



## వన ప్రేమికుడు పర్యావరణ వేత్త "గోకా రామస్వామి 70వ పుట్టినరోజు వేడుకలు"



తన పుట్టినరోజు సందర్భంగా గోకా రామస్వామి ఆలోచనను అభినందించిన
నర్సంపేట పోలీస్ స్టేషన్ పట్టణ సిఐ రమణ మూర్తి
వరంగల్, ఆగస్టు 06 (ప్రజా గొంతుక):

నర్సంపేట పట్టణానికి చెందిన వన ప్రేమికుడు, పర్యావరణ వేత్త అయిన "గోకా రామస్వామి" 70 వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.నర్సంపేట పోలీస్ స్టేషన్ లో మొదటగా పట్టణ సిఐ రమణమూర్తి తో కలిసి గోకా రామస్వామి మొక్కలు నాటారు. అనంతరం విజ్ డమ్ పాఠశాల ఎన్సిసి. విద్యార్థులచే 70 వ పుట్టినరోజు సందర్భంగా 70 మీటర్ల గ్రీన్ ఫ్లాగ్ ను పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శించారు. ఈ గ్రీన్ ఫ్లాగ్ ను పట్టణ సిఐ రమణమూర్తి పచ్చ ఝండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి ప్రకృతి ని పచ్చదనంగా మార్చాలని పిలుపు నిచ్చారు. రామస్వామి తన 70వ పుట్టినరోజు సందర్భంగా 70 మీటర్ల గ్రీన్ ఫ్లాగ్ ప్రదర్శించి 70 మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టడం ఏంతో అభినందనీయమని అందరూ రామస్వామిని ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమ స్ఫూర్తి తో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రకృతి పచ్చదనంగా ఉంటేనే కరువు కాటకాలు రావని మొక్కలు నాటి సంరక్షించి అటవీ శాతాన్ని పెంచుతేనే రాబోవు భవిష్యత్ తరాలకు ఒక మంచి పచ్చదనమైన ప్రకృతి ని అందించిన వారము అవుతామని తెలియజేశారు అనంతరం శాంతి వనం లో రామస్వామి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకా లీలావతి, ట్రస్ట్ నిర్వాహకులు గోకా వినోద్, స్వప్న, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, కోట డేవిడ్, కాసుల రవికుమార్, మొగిలిచర్ల రాము, కాసుల వెంకటాచారీ, బ్రహ్మకుమారి ప్రతినిధులు, విజ్ డమ్ పాఠశాల ఎన్సిసి ఇంచార్జి ప్రశాంత్, విద్యార్థులు మరియు దుగ్గొండి సాహితీ స్కూల్ నిర్వాహకులు భుజంగరావు తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

# జిల్లా రవాణా అధికారి పెద్దపల్లి ప్రకటన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లా రవాణా అధికారి పెద్దపల్లి పత్రిక ముఖంగా, పెద్దపల్లి జిల్లా వాణిజ్య మరియు వాణిజ్యేతర వాహనదారులకు తెలియజేయునది ఏమనగా మీ యొక్క వాహన పన్ను సకాలంలో ముందస్తుగా మీ వాహన పన్ను రవాణా శాఖకు చెల్లించవలసి ఉంటుంది. సుమారు 4000 (నాలుగు వేల వాహనాలు) పన్ను చెల్లించకుండా తిరుగుచున్నాయి. కావున వాహనమునకు సంబంధించిన ధ్రువపత్రములైన ఫిట్నెస్, పర్మిట్,వాహన,బీమా,పొల్యూషన్ సర్టిఫికెట్, మరియు డ్రైవింగ్ లైసెన్సులు చెల్లుబాటులో ఉంచుకొనగలరు. మీయొక్క వాహనము వయస్సు 15 సంవత్సరములు దాటినచో స్క్రాప్ చేసుకొనగలరు, లేనిచో మీ వాహనం యొక్క అన్ని ధ్రువపత్రములు చెల్లుబడి అయ్యేలా ఉంచుకొనగలరు. మీ యొక్క వాహనముల పన్ను సకాలమున చెల్లించని యెడల వాహన తనిఖీలో భాగంగా పట్టుకున్న యెడల మీరు చెల్లించవలసిన వాహనం పన్నుపై అపరాధ రుసుము పన్ను మొదటి నెల 50% రెండో నెల 100% మూడో నెల 200% అదనంగా వసూలు చేయబడును. కావున మీ యొక్క వాహనము పన్నును సకాలంలో చెల్లించి వాహన ధ్రువపత్రములు చెల్లుబాటులో ఉంచగలరని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేయుచున్నాము.

# పోరాట యోధుడు గద్దర్ ప్రథమ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



పీడిత శ్రామిక వర్గాల కోసం నిత్య చైతన్యంతో తన ఆటపాటలతో ప్రభుత్వాలపై పోరాడిన వీర యోధుడు కనుమరుగయ్యారు.తెలంగాణ లో కత్తుల వంతెన మీద కవాతు చేసిన గద్దర్ పీడిత వర్గాల గొంతు కగా నిలిచారు. పాటనే అస్త్రంగా చేసుకొని ప్రజా ఉద్యమాల్లో సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించారు. విప్లవోద్యమం, దళితో ద్యమం, మలిదశ తెలంగాణోద్యమంలో అగ్గిగళంతో యుద్ధం చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే త్యాగానికి, పోరాటానికి నిలువెత్తు ప్రతిరూపం గద్దర్. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా పీడిత, తాడిత కులాల వైపు నుంచి అను నిత్యం పోరాడిన గద్దరన్న ను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం.

## ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో పాల్గొన్న శ్రీకాంత్ స్టాలిన్

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి




హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ స్టాలిన్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలు ఉండగా అందులో 12 మండలలో ఎ ఐ ఎస్ ఎఫ్ నిర్మాణంలో ఉంది, గత నెల లో ప్రభుత్వ పాఠశాలలో సర్వేలో భాగంగా మౌలిక వసతులు,మధ్యాహన భోజన , వంటి సమస్యలు గుర్తించి,అదే విదంగా హాస్టల్ సందర్శన లో భాగంగా హాస్టల్ లో చదువుతున్న బడుగు ,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సకాలంలో మెస్ చార్జీలు,దుప్పట్లు, మూత్రశాలలు, బెడ్స్ , ఎస్ సి హాస్టల్ పూర్తిగా కూలిపోయే దశలో ఉందని, హాస్టల్ అద్దె భవనంలోకయిన మార్చాలని సంఘిక సక్షేమ వసతి గృహల అధికారులకు కోరడం జరిగిందని . ప్రైవేట్ కళాశాలలో చడవుతున్న విద్యార్థిలకు ఫీజ్ రియంబేర్స్మెంట్ రాక పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు ఇబ్బందులకు గురివతున్నారని కాలేజి యాజమాన్యం సర్టిఫికెట్ ఇవ్వడం లేదని 7 వేల కోట్లు బకాయలను విడుదల చేయాలని స్థానిక ఎం ఎల్ ఎ దృష్టికి తీసుకెళ్లారని శ్రీకాంత్ స్టాలిన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లోఅన్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా "ప్రో జయశంకర్ జయంతి వేడుకలు"

ప్రో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి

వరంగల్, ఆగస్టు 06 (ప్రజా గొంతుక):తెలంగాణ సిద్దాంతకర్త ప్రో జయశంకర్ జయంతి వేడుకలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. పోలీస్ పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా ప్రో జయశంకర్ చిత్ర పటానికి పూల వేసి నివాళులర్పించారు. ఈ అధికారులను సిబ్బందిని ఉదేశ్యస్తూ.. అదనపు డీసీపీ మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన ప్రో జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని తెలిపారు. ప్రో జయశంకర్ కు నివాళులర్పించిన వారిలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, డేవిడ్ రాజు, పరిపాలన విభాగం ఎఓ రామకృష్ణతో పాటు ఆర్ఐ లు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐ లు, పరిపాలన విభాగం, ఇతర పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపల్ ఆఫీసులో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి. మున్సిపల్ కమిషనర్ అయాజ్, కౌన్సిలర్లు బొంగుని వీరన్న, సాయిని రమ రవి,ఎలగందుల, స్వరూప శ్రీహరి, దేశిని రాధా, సదానందం, కుదాడి రాజన్న. మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి. టిపిఓ శ్రీధర్. ఏఈ వరుణ్. సీనియర్ అసిస్టెంట్ వాణి. మున్సిపల్ స్టాంప్ పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన నేదురు రాజ కొమురయ్య వయసు (51) అను అతడు టైర్ పంచర్ షాపు నడుపుతూ జీవిస్తున్నాడు ఇట్టి పంచర్ షాపు సరిగా నడవక మరియు కుమారుని వివాహానికి చేసిన అప్పులు వల్ల ఆర్థిక పరిస్థితులు బాగాలేక బాధపడుతూ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది మొన్న ఆదివారం ఉదయం తన ఇంటిలో పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ లో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించు చుండగా మంగళవారం ఉదయం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినాడుఅని మృతుడు భార్య దేవేంద్ర మడక గ్రామం అను ఆమె ఫిర్యాదు మేరకు ఎస్సై, జి. అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు.

# కంటోన్మెంట్ ఏమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన కర్క నాగరాజు

ప్రజా గొంతుక హైదరాబాద్



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఏమ్మెల్యే గణేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూలభోకే తో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కుతాడి కృష్ణ, గ్రేటర్ కార్యదర్శి సదామహేష్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పలరావుపేటలో విద్యార్థులకు ఆరోగ్యపరీ పరీక్షలు నిర్వహించారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్రీ బాల స్వస్థ్య కార్యక్రమం( ఆర్ బీ ఎస్ కె)లో భాగంగా వైద్యాధికారులు , డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ భవిత, ఎన్ఎంలు విద్యార్థులకు కంటి పరీక్షలు ఇతర పరీక్షలు నిర్వహించారు ముగ్గురు విద్యార్థులను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి సిఫారసు చేశారు రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటూ పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత ,యాకయ్య, భూలక్ష్మి ,వెంకట్రాజం, దయాకర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు



# నూతన మార్కెట్ కార్యదర్శి మల్లేశంకు సహకరిస్తాం

ఒక్కరోజు మార్కెట్ ఆగకుండా నడిపిన చరిత్ర రెడ్డి నాయక్ ది
జమ్మికుంట అ డ్తి దారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా బదిలీపై వచ్చిన ఆర్. మల్లేశంకు సంపూర్ణంగా సహకరిస్తామని జమ్మికుంట అడ్తిదారుల సంఘం, దాడ్వాయిల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని అడ్తిదారుల సంఘం భవనంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న గుగులోతు రెడ్యా నాయక్ కు వీడ్కోలు పలుకుతూ.. నూతన కార్యదర్శి మల్లేశంకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీగా సమస్తవంతంగా రెడ్డి నాయక్ పని చేశారని తెలిపారు. సుమారు ఆరేండ్ల కాలంలో ఒక్కరోజు కూడా మార్కెట్ ఆగకుండా నడిపిన చరిత్ర అని కొనియాడారు. సుమారు 40 నుంచి 45 మండలాల రైతులు, వ్యాపారస్తులు, అడ్తి దారులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అందరినీ ఏకతాటిపై ముందుకు తీసుకెళ్లిన ఘనత రెడ్యానాయక్ కు దక్కిందని పేర్కొన్నారు. నూతనంగా బదిలీపై వచ్చిన మల్లేశంకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, ఆయన కూడా చక్కటి సేవలు అందించాలని రాజేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లుల సంఘం మాజీ అధ్యక్షుడు బచ్చు భాస్కర్, జమ్మికుంట రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు జి రాజమౌళి, సీనియర్ నాయకుడు మనోహర్ రావు, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, ప్రసాద్, ముక్క జితేందర్, ముక్క నారాయణ, బాప్ శెట్టి, ముక్క శ్రీను, వ్యాపారస్తులు, గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ల నిర్లక్ష్యం నిండు గర్భిణీ మృతి

ఆసుపత్రి ముందు మృతదేహంతో బంధువులు ఆందోళన
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 6 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో మోత్కూరు మండలం అనాజపురం గ్రామానికి చెందిన కొల్లు మానస భర్త మహేష్ వయసు 25 సంవత్సరాలు అనే మహిళ తన రెండవ కాన్పు గర్భం దాల్చిన రోజు నుండి గైకనాజిస్ట్ డాక్టర్ శ్వేతా ప్రియాంకతో వైద్య పరీక్షలు చేయించుకోవడం జరుగుతుంది అదే తరహాలో తాను డెలివరీ కొరకు తేదీ 4 8 2024 ఆదివారం రోజున సాయంత్రం మానస ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జాయిన్ చేశారు సోమవారం ఉదయం సుమారుగా 11 గంటల ప్రాంతంలో మానసకు గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత ప్రియాంక అనస్థేసియా డాక్టర్ లింగ ఇరువురు ఆపరేషన్ నిర్వహించగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది కానీ డాక్టర్ల నిర్లక్ష్యం వలన మానస ఆపరేషన్ నిర్వహించినటువంటి డాక్టర్ మళ్ళీ మానసను. పట్టించుకోకుండా వెంటనే హాస్పిటల్ నుండి వెళ్లిపోవడంతో మానస తీవ్రమైన బ్లీడింగ్ జరిగి సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో మృతి చెందినది వెంటనే బంధువులు బ్రతికి ఉన్నదని ఆశతో అంబులెన్స్ సహాయంతో నల్లగొండ ఏరియా. ఆసుపత్రికి తరలిస్తుండగా మానస మృతి చెందినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో నల్గొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు మానస ను.పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు వెంటనే అక్కడి నుండి రామన్నపేట ఏరియా ఆసుపత్రికి మానస మృతదేహంను.తరలించి ఆసుపత్రి ముందు మృతదేహంతో బంధువులు ఆందోళన చేపట్టారు



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:






మండల పరిధి,మరికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ లో మంగళవారం రోజున ఆచార్య జయ శంకర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సరస్వతి మాట్లాడుతూ సామాజిక అసమానతలు,ప్రాంతీయ వివక్ష, తెలంగాణ కు జరుగుతున్న అన్నాయాన్ని తెలంగాణ ప్రజలకు తెలియజేస్తూ జన చైతన్యం కల్గించి,తెలంగాణ రాష్ట్రం అవతరణ కోసం కృషి చేసిన మహనీయుడి జయంతి జరపడం గొప్ప విషయం అనీ పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల అవరణ లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన అభిజ్ఞ,ప్రశాంతి,లక్ష్మీ,ఓంకార్ విద్యార్థులను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సరస్వతి మరియు చిత్రలేఖనం ఉపాధ్యాయుడు పాండురంగాచారీ,ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ కార్యక్రమం లో ఇంఛార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు సరస్వతి ఉపాధ్యాయులు మళ్ళప్ప, వెంకటయ్య,మల్లయ్య, పాండురంగా చారి,రాజు,శివప్రసాద్,శైలజ,శ్రీలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన

వలిగొండ ఎస్సై డి మహేందర్
వలిగొండ ఆగస్టు 6 గొంతుక ప్రతినిధి






వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల ప్రమాదంపై ఎస్ఎఫ్ఐ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి వేముల నాగరాజు అధ్యక్షత వహించగా వలిగొండ ఎస్సై డి మహేందర్ ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత హాజరైనారు ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు.అలవాటు పడవద్దు అని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి బొడ్డుపల్లి వెంకటేష్ కవిడే సురేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ ఉదయ్ నరేందర్ ఎండి పర్వీన్ కళాశాల నాయకులు శృతి ఫాతిమా లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు బాలచందర్











కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల ఉమ్మడి చౌడాపూర్ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలచందర్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలచందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన గొప్ప మేధావి ఆచార్య జయశంకర్ అన్నారు. తన అనుభవాన్ని మొత్తం తెలంగాణకు ధారపోసి రాష్ట్ర ఏర్పాటుకు ముందే అన్ని రంగాల్లో మన రాష్ట్రానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును వీక్షించిన స్వాప్నికుడు అన్నారు. ఆచార్య జయ శంకర్ యాదిలో సామాజిక అసమానతలు, ప్రాంతీయ వివక్ష, తెలంగాణకు జరుగుతున్న అన్నాయాన్ని లెక్కల్తో జన చైతన్యం కల్గించినారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్ అనీ వ్రాత రూపంలో ముందుకు తీసుకువెళ్లిన మహా నీయుడి జయంతి వేడుకలు మా పాఠశాలలో జరపడం గొప్ప విషయం అనీ పేర్కొన్నారు. తొలి దశ ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు అక్షర సైనికుడిగా,సిద్ధాంత కర్తగా ఆయన ప్రస్థానం గడపగడపకు కదిలించిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఊరూరా ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో ఒక ఉద్యమంగా రగిలించిందని తెలిపారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రకటన వచ్చేలా చేసింది సారు కన్నకల సహకారమై సగర్వంగా తెలంగాణ తల్లి ప్రత్యేక రాష్ట్రమై నిలిచింది. జయశంకర్ సారు మన కండ్ల ముందు లేకపోయినా ఆయన చేసిన పోరాట ఫలితం ఈరోజు ఈ ప్రత్యేక తెలంగాణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు గోపాల్, రాజు, చందర్, పాండు, హరిప్రసాద్, మోహన్, బాలమణి, బాల్ రాజు, ఘంటసాల పెంటయ్య, హన్య, బాల్య, రాజా, పురుషోత్తం, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ భీష్మాచారి కీ "ప్రకృతి సేవా పురస్కారం "

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు టి. శ్రవణ్ కుమార్ మరియు డాక్టర్ మేరుగు భీష్మాచారి లకు "పర్యావరణ సేవా పురస్కారం " ఆదివారం మహబూబాబాద్ లో రాష్ట్ర పర్యావరణ ప్రేమికుల సదస్సుకు , రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హరితప్రేమికులను,హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ఆహ్వానించగా,సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక , ప్రధాన కార్యదర్శి వరంగల్ శ్రవణ్ కుమార్ మరియు సదాశయ ఫౌండేషన్ ఓదెల నుండి జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, ప్రతినిధి క్యాతం మల్లేశం వెళ్ళడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న పర్యావరణ కాలుష్య సమస్యలు-పరిష్కారాలపై వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చర్చించడం జరిగింది . అలాగే వారు నిర్వహిస్తున్న పర్యావరణ హిత కార్యక్రమాలు తెలుపుతూ పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత అతిథులుగా పాల్గొన్న మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మొక్కల వెంకన్న తదితర ప్రముఖుల చేతుల మీదుగా శ్రవణ్ కుమార్, డాక్టర్ భీష్మాచారి లకు "ప్రకృతి సేవా పురస్కారం " అందజేసి అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు లింగమూర్తి, రమేష్, లయన్ రామకృష్ణా రెడ్డి,లయన్ శంకర్,వాసు,చంద్రమౌళి ,పృథ్విరాజ్, రాజమౌళి, ప్రకాష్ రెడ్డి, నరహరి,కోంద్రు,వేణు, సతీష్,క్యాతం వెంకటేశ్వర్లు,క్యాతం సారంగపాణి, డాక్టర్ వెంకటేశ్వర్లు,సంతోష్ అభినందనలు తెలిపారు.

## తమకు న్యాయం చేయాలని ఎమ్మార్వో కు బాధితుల ఫిర్యాదు...

తనది కానీ భూమి నాది అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశపూర్ సమీపాన నేదురు చిన్నయ్య అనే వ్యక్తి పలువురికి అమ్మగా వారి వద్ద నుండి మేము కొనుగోలు చేసి వేరే వాళ్లకు విక్రయించే సమయంలో ఒక వ్యక్తి ఈ స్థలం నాది అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన పలువురు బాధితులు మంగళవారం జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గతంలో మేము అన్ని రకాల లింకు డాక్యుమెంట్లను పరిశీలించి ఆ స్థలాలను కొనుగోలు చేశామని ఇందులో ఎలాంటి మోసం లేదని అయినప్పటికీ ఒక వ్యక్తి కావాలని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ ఈ స్థలం నాదే అంటూ దౌర్జన్యానికి దిగుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థలంలో వ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని మేము కొనుక్కున్న అనవసరమైన రాద్ధాంతం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ ఆ స్థలాన్ని అమ్ము కోకుండా చేస్తున్నాడని వారు మీడియాతో వారి ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విషయంపై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో గతంలో ఫిర్యాదు చేయగా సిఐ వారిని పిలిపించి సర్వేయర్ తో హద్దులు చూసుకోవాలని సూచించారని సర్వేయర్ వచ్చి చూసినప్పటికీ ఈ స్థలం నాదే అంటూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఇప్పటికైనా తహసిల్దార్ స్పందించి ఆ స్థలాన్ని పూర్తిగా పరిశీలించి మాకు న్యాయం చేయాలని బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ ఆర్ ఐ సర్వేయర్ను పంపించి విచారణ చేపిస్తానని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. ఈ సమావేశంలో బాధితులు నూక జగదీశ్వర్ అయిత వేణుగోపాల్ మారుముల రవి మల్లయ్య సిరిసేటి మల్లయ్య బిట్ల అశోక్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి జిఎం కి వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఏరియా సాయి నగర్ ఏరియాలల్లో మెయిన్ రోడ్ నందు గుంతలు పడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ యొక్క సమస్యను స్థానిక యువత మణుగూరు సింగరేణి జిఎం కి ఓబి కంపెనీ నుంచి ఒక మూడు లారీల మట్టి కావాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ విషయంకు స్పందించిన జి.ఎం మీ యొక్క సమస్య పరిష్కారానికి నిన్ను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి.రమేష్ దుగ్గి.బ్రహ్మతేజ కుంటా.రవికుమార్ పోలోజు.లోకేష్ చారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

సహారా ఇండియా ఖాతాదారులు జమ్మికుంట ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



తమకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సహారా ఇండియా ఖాతాదారులు కోరారు. జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఖాతాదారులు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెంటనే తమ డిపాజిట్ సొమ్ము చెల్లించాలన్నారు. సహారా సంస్థలో కోట్లాది మంది పెట్టుబడులు పెట్టారని, సుప్రీంకోర్టు వడ్డీతో సహా బాధితులకు వారి డిపాజిట్ సొమ్మును చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినా ఇంతవరకు పట్టించుకునే నాథుడే లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే దీనికి కారణమని విమర్శించారు. సెంట్రల్ రిజిస్టర్ కోపరేటివ్ సొసైటీ ద్వారా దేశంలోని ప్రతి ఖాతాదారునికీ చెల్లింపులు చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా గతేడాది జూలైలో ప్రకటించారని గుర్తుచేశారు. ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ సహారా ఖాతాదారులు ఎవరూ డబ్బులు తీసుకోవడానికి ముందుకు రావడం లేదని మాట్లాడారని, అలా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాటలను ఖండిస్తున్నట్టు వెల్లడించారు. సహారా ఇండియాకు ప్రతి ఇంటి నుంచి వినియోగదారులు ఉన్నారని వివరించారు. 46 ఏండ్లుగా సంస్థ ఉందని పేర్కొన్నారు. సహారా సంస్థ నుంచి డబ్బులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. సహారా సంస్థకు 13 కోట్ల ఖాతాదారులు ఉన్నారని చెప్పారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు డబ్బులు చెల్లిస్తామని పేర్కొని సీఆర్ సీఎస్ రీఫండ్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చారని, కానీ అందులో సవాలక్ష ప్రశ్నలు ఉన్నాయని వివరించారు. వేటినీ ధ్రువీకరించడం లేదని అందులో డిఫ్యూషన్స్(తప్పులు) ఉన్నాయని పేర్కొంటున్నారని తెలిపారు. 2023 మార్చి 31 కంటే మెచ్యూరిటీ అయిన వాళు రిఫండ్ కోటా ఉన్న వాళ్లు అప్లయ్ చేసుకున్నామని కానీ, న్యాయం జరగలేదని పేర్కొన్నారు. వెంటనే పోర్టల్‌ను సవరించాలన్నారు. పోర్టల్, సహారా వాళ్లు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. సహారా ఇండియా సంస్థ డబ్బులు రూ.25 వేల కోట్లు కేంద్రప్రభుత్వం హ్యాండ్ ఓవర్ లో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఉన్నాయని చెప్పారు. తమ సంస్థకు విలువైన రూ.2 లక్షల కోట్లు ఆస్తులున్నాయని, వాటిని అవసరమైతే స్వాధీనం చేసుకొని తమకు న్యాయం చేయాలని సహారా ఖాతాదారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.రమేశ్, శ్రీధర్, సాంబయ్య, ఎల్లయ్య, లక్ష్మీపతి, అనిల్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో పీర్ల పండుగ వేడుకలు



12 పంజల సవారి పీర్ల పండుగ
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 06 చిక్కిరి శ్రీకాంత్

పెద్దపులి నాగారం గ్రామంలో ప్రతి సంవత్సరం మొదటగా మొహరం పండుగ రెండవసారి చింతల సవారి పీర్ల పండుగ మూడవసారి 12 పంజాల సవారి పీర్ల పండుగ జరుపుకోవడం అనవైతిగా రావడం జరుగుతుంది ఈ యొక్క పండుగను కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో చిన్నలు పెద్దలు ముస్లిం సోదరులు అలాగే హిందువులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## రైతులు నష్టపోకుండా పోడు భూములను కాపాడండి

ప్రజా గొంతుక ఆగస్టు 6 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొం



దేవరకొండపట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫారెస్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .నియోజక వర్గంలోనీ ఉన్న రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రైతుల ప్రయోజనాలు, వారి జీవనోపాధిపై ప్రభావం పడకుండా పోడు భూములను కాపాడాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అటవీశాఖ అధికారులను ఆదేశించారు.సున్నిత పరిస్థితుల్లో పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దని,ఎలాంటి క్రమ శిక్షణా చర్యలు తీసుకోవద్దని వారు నేడు జరిగిన సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఏళ్ల తరబడి పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవని,నిబంధనలకు విరుద్ధంగా కొత్త పోడు భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిని వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే అన్నారు.అనర్హులకు పోడు భూముల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పోడు భూముల కేటాయింపులపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు ప్రభుత్వ మార్గదర్శకాలను ఉటంకిస్తూ గ్రామాల్లో వివిధ పనులు చేపట్టడంపై అటవీ శాఖ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చేలా అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు.ప్రజల హక్కులను కాపాడడంలో ప్రాధాన్యతనిస్తూ,సురక్షితమైన అటవీ భూములకు సమాన ప్రాధాన్యం ఇస్తామన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనుల అమలుకు అటవీ శాఖ నిబంధనలు అడ్డంకులుగా మారుతున్నాయి అన్నారు. పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని, సంబంధిత కేసులలో అటవీ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. పోడు భూములను సాగు చేస్తున్న రైతులు పట్టాలు పంపిణీ చేయండి.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సెక్రటేరియట్ లో ఘనంగా ప్రొఫెసర్

## జయశంకర్,ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి



టీఎస్ఎస్ఎ అధ్యక్షులు సురేష్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

నా తెలంగాణ కోటి రతనాల వీణ,అని నాటి నిజాం నిరంకుశత్వాన్ని వ్యతిరేకించి, జైల్లో గడిపిన దాశరథి కృష్ణమాచార్యులు,తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి, తెలంగాణ సిద్ధాంత కర్తగా పేరు పొందిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా, నాటి,బండేనక బండి కట్టి నుండి,నేటి పొడుస్తున్న పొద్దు మీద అని తన ఆట, మాట,పాట ద్వారా ప్రజలను చైతన్య పరిచి,ప్రజల గుండెల్లో చిరస్థానం పొందిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం తెలంగాణ సెక్రటేరియట్ లో 5ఫ్లోర్ రూమ్ నెంబర్ లో ఆ మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ఎస్ఎ అధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి దాశరతి రచనలు ఎంతగానో తోడ్పడ్డాయన్నారు. టీఎస్ఎస్ఎ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్,గద్దర్ అన్నతో ఉస్మానియా యూనివర్సిటీలో చేసిన ఉద్యమాలను వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అడిషనల్ సెక్రెటరీ సరిత రాణి, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అడిషనల్ సెక్రెటరీ ప్రసాద్,లా డిపార్ట్మెంట్ డిప్యూటీ సెక్రటరీ స్వామి,టీఎస్ఎస్ఎ నాయకులు స్వామి,కంచెర్ల శ్రీనివాస్ రెడ్డి, కైలాష్, రాజేశ్వరి,శ్రీదేవి,తులసిదాస్,రవి,కిషోర్ కుమార్,రమేష్,శ్రీనివాస్,శ్రీకాంత్ సెక్రటేరియట్ ఉద్యోగస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం గ్రామంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్

## ఉచిత శిక్షణ దరఖాస్తుకు ఆహ్వానం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 6 చిక్కిరి శ్రీకాంత్

(డ్వాక్రా గ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలకు నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాలు ఎంపిక కార్యక్రమము నిర్వహించడం జరుగుతున్నది కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ నేర్చుకునే ఆసక్తి కలిగిన(డ్వాక్రా గ్రూప్) స్వయం సహాక సంఘాల మహిళలలూ పదో తరగతి ఉత్తీర్ణాయి టైలరింగ్ కటింగ్ కుట్టడం వచ్చి ఉండాలి ఆసక్తి కలిగి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కృషితో బాగా నేర్చుకుని సొంత వ్యాపారం చేసుకోవాలని మీకు ఆన్లైన్ బిజినెస్ గురించి మరియు యూనిట్స్ ఏర్పాటు చేసి మెటీరియల్స్ ఇచ్చిఅన్ని సహాయ సహకారాలు అందిస్తామని మరియు శిక్షణ తర్వాత స్టైఫండ్.ఇచ్చి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని తెలియజేశారు మరిన్ని వివరాల కోసం సంప్రదించండిషేక్ హాజీ బాబాలిలిఫోన్ నెంబర్ 97057 42706గ్రామం మండలంమహేశ్వరంలిలిసొసైటీ ఫర్ ఎకనమికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్



ప్రజా గొంతుక
బుధవారం07 ఆగస్టు2024

## స్వర్గీయ జయశంకర్ సేవలు చిరస్మరణీయం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తుది శ్వాస విడిచే వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి లో ముందుండి నడిచిన ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమని అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు అప్పలరావుపేట హైస్కూల్లో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్, రమేష్ , విద్యార్థులు పాల్గొన్నారు

## ఐటిడిఏ లో ఈనెల 13న జాబ్ మేళ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటిడిఏ లో ఈనెల 13న ఉదయం 9:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ పిఓ రాహుల్ ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 30 కంపెనీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి జాబ్ మేళా చేపడుతున్నట్లు చెప్పారు. బీఫార్మసీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగులు ఈ వేళలో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు 6302608905 నెంబర్ కు సంప్రదించాలని పేర్కొన్నారు.

## జయశంకర్ జయంతి సందర్భంగా పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేసిన తొర్ర విష్ణు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో తెలంగాణ ఉద్యమ కారుడు కొత్తపల్లి జయ శంకర్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తన జీవితాన్ని అర్పించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయ శంకర్ సార్ అని అన్నారు . తెలంగాణ ఉద్యమంలో వివిధ రంగాల మేధావులను , డాక్టర్లను , ఉద్యోగులను , వ్యాపారులను , యువతను , విద్యార్థులను ఒక్క తాటిపై తీసుకొని వచ్చిన ఘనత ఒక్క జయ శంకర్ సార్ కే దక్కుతుంది అని అన్నారు . ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు బహుకరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎం పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య , వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య , ఉపాధ్యాయులు సుధాకర్ , విష్ణు , యాసిన్ , లలిత , సంతోష , మహేశ్వరి , సంధ్య , ఆదర్శ , మాధవి , శైలజ , గంగా , కృష్ణవేణి , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు .

## ఎలిగేడు, జూలపల్లి మండలాలకు సి.ఎం.ఆర్.ఫ్ చెక్కులను పంపిణి చేసిన..

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







మంగళవారం ఎలిగేడు మరియు జూలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ చిత్ర పటానికి ప్రభుత్వ అధికారులతో మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయరమణ రావుఅనంతరం,అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక సహాయం కింద సి.ఏం సహాయక నిధి చెక్కులను మంగళవారం రోజున ఎలిగేడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 78 మంది లబ్ధిదారులకు 20,72,500/- సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు మరియు జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు 112 మంది లబ్ధిదారులకు రూ.23,22,800 /- గల సీ.ఎం.ఆర్. ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అంతకు ముందు జూలపల్లి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్క నాటడం జరిగింది.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఎలిగేడు మరియు జూలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులను సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి రూ. 43,95,300/- (నలభై మూడు లక్షల తొంబై ఐదు వేల మూడు వందల రూపాయల) సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అని అలాగే గత బి.అర్.ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ పెద్ద బోగస్ అని అన్నారు. 5 విడుతలలో రుణమాఫీ చెయ్యడంతో బ్యాంక్ లలో వడ్డీతో పాటు రైతులకు పెను బారం పడింది. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్య రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడో ఇచ్చిన మాట మీద ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ అయిన తర్వాత రుణమాఫీ కాలేని వారు ఎంత మంది ఉన్నారో మనకు స్పష్టత వస్తుందని రుణమాఫీ కానీ రైతన్నలు ఎవరు కూడా అధైర్య పడవద్దని అవసరమైతే రుణమాఫీ కానీ వారి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి రుణమాఫీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు ప్రజా ప్రభుత్వంలో పక్కగా ఇండ్లు కట్టిస్తాం అని దీపావళి వరకు రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను పక్కగా అమలు చేస్తుంది. కొంత మంది లేనిపోని అపోహాలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సి.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు స్వర్గీయ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 6



మంథని లో ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలంగాణ ఉద్యమకారుల మంథని డివిజన్ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సీమో శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంథనిలో జయశంకర్ గారి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమములో వివిధ మండలాల తెలంగాణ ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది. జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తామని ఉద్యమకారులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమానికి చాలామంది ఉద్యమకారులు పాల్గొన్నారు.నూనె రాజేశం , రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి జాడి జంపయ్య, మండల ప్రధాన కార్యదర్శి కాసిపేట సాంబయ్య, ఈశ్వరక్క, రోడ్డ లింగయ్య, దుబాసి శ్రీనివాస్, తోటి లక్ష్మణ్, గోపగాని తిరుపతి గౌడ్, అక్కపాక లక్ష్మీ , దానివే నా విజయకుమార్ , గోగుల రాజిరెడ్డి, మంథని డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువుల సంరక్షణ ప్రత్యేక కేర్ యూనిట్ ప్రతిపాదనలు సమర్పించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నవ జాత శిశువుల సంరక్షణ ప్రత్యేక కేర్ యూనిట్ ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి లోని మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువుల కోసం ప్రత్యేక కేర్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, డ్యూటీ పీరియడ్లో వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, విధులకు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యులు స్థానికంగా అందుబాటులో ఉండాలని, ఆసుపత్రి పరిసరాలలోనే నివాసం ఉండాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొరిపిరాల లో మహాజన నేత మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం



ఆత్మకూర్ మండల పరిధిలో మొరిపిరాల గ్రామంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్, మాదిగ యూత్, ఉపకుల నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి స్వామి మాదిగ సమన్వయం చేయగా ముఖ్య అతిథు లుగా ఎమ్మార్పీయస్ జిల్లా సమన్వయ కర్త యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేయడం జరిగింది అని యస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనేది మాదిగ మరియు ఉపకులాల ఆకాంక్ష మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ పోరాట ఫలితంగా ఆగస్టు 01 న సుప్రీం కోర్టు ద్వారా యస్సీ ల వర్గీకరణ న్యాయ బద్దమైనదని తీర్పునివ్వడం పీడిత వర్గాల జీవితాలకు కొత్త మలుపు అని ఈ వర్గీకరణ ద్వారా యస్సీ లలో ఉండే 59 ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన ప్రకారంగా న్యాయం జరుగుతుందని అన్నారు అంతే కాకుండా సబ్బండ కులాల కొరకై అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టిన ఘనత మంద కృష్ణ మాదిగ కు ఉందని స్పష్టం చేశారు దండోరా ఉద్యమం లో మొరిపిరాల గ్రామం కీలక భూమిక పోషించిందని అన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో...యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు ముప్పిడి మహేష్ మాదిగ, ముప్పిడి సాయిలు మాదిగ, ముప్పిడి నర్సయ్య మాదిగ,ఉపకులాల నాయకులు ఇంద్రపల్లి రవి బైండ్ల,ముప్పిడి శివ మాదిగ, ముప్పిడి అఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిపరమైన విద్య అభివృద్ధి కొరకు అవగాహన సదస్సు...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మంగళవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి టౌన్ లోని శ్రియ ఒకేషనల్ కళాశాల నందు ఉన్నత విద్య మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్కాలర్షిప్ పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ ఉన్నత విద్యలో వస్తున్నటువంటి మార్పులు మరియు ప్రభుత్వ స్కాలర్షిప్ యొక్క ప్రాముఖ్యత, మహిళా సాధికారత నేపథ్యం గురించి విద్యార్థులతో చర్చించారు. అలాగే జెండర్ స్పెషలిస్టులు జే. సుచరిత మాట్లాడుతూ, లింగ వివక్షత, లింగ నిర్ధారణ, టోల్ ఫ్రీ నెంబర్లు, సైబర్ నేరాల గురించి వివరించారు. స్పెషలిస్టు ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య రాణి మాట్లాడుతూ, ఫైనాన్షియల్ లిటరసీ లో భాగంగా డిజిటల్ లిటరసీ ,బ్యాంకు ఖాతాలు మరియు సేవింగ్ ఖాతా, బాంక్ ఖాతాల యొక్క డిపాజిట్లు మరియు వాటి ఆచరణ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా డ్రగ్స్ మారకద్రవ్యాల గురించి ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ మాట్లాడుతూ, యువత విద్యా నైపుణ్యం కొరకు చెడు ప్రయాసాలకు అలవాటు కాకుండా డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ , శహబాస్ , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గద్దర్ అన్నకు విప్లవ జోహార్లు

న్యూ డెమోక్రసీ నేత లిఎం గిరి ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



ప్రజా యుద్ధనౌక ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ అన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో అమరవీరుల స్థూపం దగ్గర అన్నకు నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ గద్దర్ అన్న ఒక వ్యక్తి కాదని ఒక శక్తిని భారతదేశ విప్లవోద్యమ చరిత్రలో లక్షలాదిమంది పీడిత ప్రజల కదిలించి చైతన్య పరిచిన వ్యక్తి అంత పెద్ద కళాకారుడు మరొకరు లేరని ఆయన అన్నార. రాజ్యం చేస్తున్న ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన వ్యక్తి తమ శక్తిని యుక్తిని ఈ సమాజ మార్పు కోసం తన వంతు పాత్ర పోషించాడు జన నాట్యమండలి వ్యవస్థాపక సభ్యుడుగా అనేక భాషల్లో భారతదేశం మొత్తం కళా ప్రదర్శనలు ఇచ్చి ప్రజల్ని ఉద్యమాల వైపు మళ్ళించి దోపిడి వర్గాల గుండెల్లో గుబులు పుట్టించినవాడు తన ఆటపాటలతో సమాజంలో చైతన్యం తెచ్చినవాడు భౌతికంగా మన నుండి దూరమైన దోపిడిఅసమానతలు ఉన్నంతవరకు గద్దర్ అన్న ప్రజల గుండెల్లో జీవించి ఉంటాడని ఆయన అన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనంలో ప్రజలు భాగస్వాములు కావాలి..

మహాదేవ్ పూర్ తాజా సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని మహాదేవ్ పూర్ తాజా సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ కోరారు.స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా రెండో రోజైన మంగళవారం గ్రామపంచాయతీని సందర్శించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా మార్చాలనే సంకల్పంతో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టిందని ఇంతటి మంచి కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని మహాదేవ్ పూర్ తాజా సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. ముఖ్యంగా యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామానికి తమ సేవలను అందించాలని ఆమె కోరారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని రెండవ రోజు మహాదేవ్ పూర్ గ్రామ పంచాయతీలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమాన్ని 5 రోజుల పాటు ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ప్రతి రోజూ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. మంగళవారం నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని తమ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలేకుండా చూడాలన్నారు. తాగునీటి ట్యాంకులలోని నీటిని క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే విలేజ్ న్యూట్రిషన్ డే జరుపుకుంటున్నారా ? లేదా ఫీవర్ సర్వే అయిందా అని ఆమె ఆశావర్కర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి, హెల్త్ అసిస్టెంట్ సక్కు నాయక్,పలు శాఖల అధికారులు,గ్రామస్తులు,యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# దళిత వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ

ఆధునిక కాలంలో మహిళపై పోలీసుల థర్డ్ డిగ్రీ ఏంటిబాధితుల పక్షాన బిజెపి పార్టీ అండగా ఉంటుందిసస్పెండ్ కాదు డిస్మిస్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలిమహిళకు కార్పొరేట్ వైద్యం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలిమాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్

వరంగల్, ఆగస్టు 06 (ప్రజా గొంతుక):




ఇటీవల పోలీసులు దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ఉపయోగించి విచక్షణరాహితంగా కొట్టినందుకు గాను, ఆ మహిళ షాద్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వెళ్లి ఆ మహిళను వారి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పరామర్శించడం జరిగింది. అనంతరం కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్న ఈ అత్యాధునిక కాలంలో ఒక మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అమానుషమని విచారణలో దోషుల్ని తేల్చడానికి ఆధునిక సాంకేతిక వివిధ మార్గాలు ఉన్నప్పటికీ పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గం అని, సునీత అనే దళిత మహిళను రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కొట్టడం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని. బాధిత మహిళకు కార్పొరేట్ వైద్యం అందించాలని, ప్రభుత్వమే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని లేని పక్షంలో కలక్టరేట్ కమిషనర్ కార్యాలయాలను ముట్టడిస్తామని, ఈ దుర్మార్గపు చర్యలో పాల్గొన్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి ని మరియు నలుగురు పోలీసులను సస్పెండ్ కాదు డిస్మిస్ చేయాలని, వారిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిదులు కొంద్రు పురుషోత్తం, మనోహర్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, నరేందర్, ఎస్సీ మోర్చ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెంకనోళ్ళ వెంకటేష్, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నరసింహ, ప్యాట అశోక్ చెట్ల వెంకటేష్, హరిభూషన్, బీజేపీ ఎస్సీ మోర్చ నాయకులు, మైసగల్ల రాజు, అంతిగారి నరేష్, గంగాపూరి సురేష్, దుస్కల్ శ్రీకాంత్, శివ శంకర్, సురేందర్, యెంకనోళ్ళ శ్రీనివాస్, మల్లేష్, పవన్, శ్రీకాంత్ తదితరులు వారివెంట ఉన్నారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 6: మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని, నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనీ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి. హెచ్. మహేందర్ జి, డి పి ఆర్ ఓ రఫిక్, డి ఏ ఓ విజయ చంద్ర, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపర్ ఇండెంట్ మహేష్ బాబు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది,

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్. ప్రతినిధి మంద అశోక్





ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రను విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ తెలంగాణను సాధించడంలో జయశంకర్ సార్ చేసిన కృషిని మరువ లేమని ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించినదని చెబుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి పుష్పాలతో అభిషేకించారు.

# చింతగుప్ప చెక్ డ్యామ్ మరమత్తులకు నిధులు కేటాయించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండలం చింతకొప్ప గ్రామంలో చింతగుప్ప వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ గత సంవత్సరం వర్షాలకు కొట్టుకుపోయిందని ఈ చెక్ డ్యామ్ కింద సుమారు అయిదు వేల ఎకరాల ఆయకట్టు ఉందని ఆయకట్టు రైతులందరూ పూర్తిగా ఆదివాసీలు ఆదివాసీల వ్యవసాయానికి ఉపయోగపడే చెక్ డ్యామ్ మరమత్తులకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని సిపిఎం చర్ల మండల కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం చర్ల మండల నాయకులు వరదలకు కొట్టుకుపోయిన చెక్ డ్యామ్ ప్రాంతాన్ని సందర్శించారు.ఆయకట్టు ఆదివాసి రైతుల తోటి మాట్లాడారు.అతి తక్కువ ఖర్చుతోటి వేలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించే చెక్ డ్యామ్ నిర్మాణాన్ని అధికారులు నాసిరకంగా నిర్మించారని.గత సంవత్సరం వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయిందని సిపిఎం పేర్కొన్నది.సంవత్సర కాలంగా రైతులు సిపిఎం పార్టీ అనేకసార్లు ఇరిగేషన్ అధికారులకు ఐటీడీఏ అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎవరు స్పందించలేదని సిపిఎం విమర్శించింది. చింతగుప్ప చెక్ డ్యామ్ నిర్మాణం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం జరిగిందని ఆనాటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య చొరవతోటి చెక్ డ్యామ్ నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు.గతంలో కూడా ఒకసారి చెక్ డ్యామ్ వరదలకు దెబ్బతిన్నదని ఆ సందర్భంలో సైతం సిపిఎం పార్టీ పోరాటం,కృషి వల్ల రిపేర్లు చేశారని గుర్తు చేసింది.తిరిగి ఇప్పుడు మళ్లీ కొట్టుకుపోయిందని కాబట్టి ఐసిడిఏ ద్వారా లేదా రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల శాఖ నిధుల ద్వారా చింతగుప్ప చెక్ డ్యామ్ పూర్తిస్థాయిలో రిపేర్లు చేయాలని చెక్ డ్యామ్ పునర్నిర్మాణం చేపట్టి కాలువలను సైతం ఆధునికరించాలని సిపిఎం డిమాండ్ చేసింది.

# అడ్వకేట్ లీగల్ కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభించిన రంజిత్ రెడ్డి ఎస్పై మహేందర్



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చౌహాన్ అసోసియేట్స్ అడ్ అడ్వకేట్ లీగల్ కన్సల్టెంట్స్ కార్యాలయం నెక్కొండ ఎస్సై మహేందర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టిపిసిసి సభ్యులు డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట బార్ సోసియేషన్ సీనియర్ అడ్వకేట్ అంబటి శ్రీనివాస్, రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి , శ్రీపాల్ రెడ్డి, అడ్వకేట్ ఏజీపి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, పత్తిపాక మాజీ ఎంపిటిసి వినయకుమారి, శ్రీనివాస్ అమీన్ పెట్ మాజీ సర్పంచ్ హనుమంతరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్, పత్తిపాక గ్రామపార్టీ అధ్యక్షులు ఉసిల్ల రాజు, లక్ష్మీనారాయణ, సురేష్, నగేష్, రాము, లక్ష్మణ్ ,వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాత్రికేయ మిత్రులు నర్సంపేట అసోసియేషన్ అడ్వకేట్స్ బృందం వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

126 సర్వే నెంబర్లు ఆక్రమించిన భూములను ఉద్యమకారులకు పంచాలి

ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు నివాళులు అర్పించిన

తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీజేఎస్ నాయకులు కుంట్ల ధర్మార్జున్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రము లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను ఐక్యం చేయడంలో ఆయన ఆలోచన విధానం సైద్ధాంతిక స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కలను చూడకుండానే ఆయన మన నుంచి దూరం కావడం బాధాకరమన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినప్పటికీ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ప్రజాయుద్ధనాక గద్దర్, ప్రొఫెసర్ జయశంకర్ ల ఆశయ సాధనకు కృషి చేయడమే మనం వారికి ఇచ్చే నివాళి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 126 సర్వే నెంబర్లలో పెద్దలు ఆక్రమించిన భూములను ఉద్యమకారులకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు కందుల రమేష్, నాయకులు దొండ శ్రీను, గోవర్ధన్, అంజయ్య, మీర్ అక్బర్, విజయ్, సికిందర్, బాబా, లింగరాజు, బత్తిని వెంకటేష్, భారీ ఖాన్, తన్నీరు వాసుదేవ్, గజ్జల వెంకట్ రెడ్డి, ఉన్న సత్యనారాయణ, రఫీ, శ్రీకాంత్, బొడ్డు శంకర్, కే లింగయ్య, కందిమల్ల శంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో స్వచ్ఛదనం - పచ్చదనం



పాఠశాల ప్రిన్సిపాల్ దేవికిషన్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో మండల ప్రత్యేకధికారులు తహసీల్దార్ మురళిధర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా మురళిధర్, ప్రిన్సిపాల్ దేవి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాలతో స్వచ్ఛ భారత్ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు పదవ తరగతిలో మంచి రిజల్ట్ తీసుకోని ఉన్నత చదువులు చదవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల అక్రిడేషన్ పై హైకోర్టు నిర్ణయం హర్షనీయం

రాజకీయ విశ్లేషకులు,ప్రముఖ జర్నలిస్ట్ మహమ్మద్ అంకూస్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



పత్రికల్లో పనిచేసే వారికి ప్రభుత్వ గుర్తింపు అక్రిడి టేషన్ కార్డుల జారీలో చిన్న పత్రికలను ఎ, బి, సి, డిలుగా విభజించడం చెల్లదని హైకోర్టు తేల్చి చెప్పింది. దీనికి సంబంధించి జీవో 239 షెడ్యూలు–ఇలోని నిబంధలను కొట్టివేసింది. అక్రిడిటేషన్‌కు సంబంధించి 2016లో జారీచేసిన జీవో లోని నిబంధనలు వివక్షా పూరితంగా ఉన్నాయని, వాటిని కొట్టివేయా లంటూ మహబూబ్‌నగర్‌కు చెందిన టి.కృష్ణ మరో ముగ్గురు 2016లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది.పిటిష నర్ తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల వల్ల చిన్నపత్రిక ల్లో పనిచేసే జిల్లా, నియోజ కవర్గ స్థాయి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రయోజనాలు లభించడం లేదన్నారు.వాదనలు విన్న ధర్మాసనం చిన్న పత్రికలను విభజించ డానికి ప్రభుత్వం సహేతుక కారణాలను పేర్కొనలేదని, ఆ నిబంధనలు చెల్లవని స్పష్టం చేసింది. రెండు నెలల్లో చిన్న పత్రికల జిల్లా, నియోజకవర్గ విలేక రులకు ప్రయోజనం కలిగిం చేలా మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించింది. ఇలా హైకోర్టు తీర్పునీయడం పట్ల ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, ప్రముఖ జర్నలిస్ట్ మహమ్మద్ అంకుష్ హైకోర్టు తీర్పు పైన హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో అందరూ సమానమే అని చిన్న పెద్ద తేడా అనేటివి ఏమీ లేవని అందరికీ ప్రశ్నించే హక్కు ఉన్నదని గుర్తించినందుకు హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్య కు ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన యజ్ఞ ఫౌండేషన్ సభ్యులు పద్మశ్రీ గ్రహీత శ్రీ డాక్టర్ కూరెల్ల విఠలాచార్య ను వెల్లంగి గ్రామంలోని వారి నివాసంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించడం జరిగినది ఈ సందర్భంగా యజ్ఞ ఫౌండేషన్ సభ్యులకు గ్రంథాలయంలోని భారతీయ సంస్కృతి ఇతిహాసాలు మహనీయుల జీవిత చరిత్రలు తెలంగాణ కవుల నవలలు పోటీ పరీక్షల పుస్తకాలు గురించి విఠలాచార్య వివరించడం జరిగింది. అలాగే యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలుసుకొని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో యజ్ఞా ఫౌండేషన్ అధ్యక్షులు పాలెం వెంకటేష్ కల్లెట్ల సాగర్ యాట మహేందర్ బడుగు హరినాథ్ సాయిరాజా అంతటి నీళ్ల ఉదయ్ కిరణ్ గంజి విజయ్ నీళ్ల భూమిక కాకులారం రాణా ప్రతాపరెడ్డి జయప్రద మరియు తదితరులు పాల్గొన్నారు

# వివాదాస్పద కట్టడాన్ని పరిశీలించిన తహసిల్దార్ రమేష్ బాబు.



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఇటీవల అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించారని వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఆ స్థలాన్ని పరిశీలించిన జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట కొత్తపల్లి గ్రామాల సరిహద్దుల్లో ఉన్న ఈ స్థలంలో కొంతమంది అక్రమంగా నిర్మాణం చేపట్టారని మాకు దరఖాస్తు ఇవ్వగా దానిపై విచారణ చేసేందుకు రావడం జరిగిందని ఆయన అన్నారు. గత కొద్ది రోజులుగా ఈ స్థలం ఖాళీగా ఉందని ఈ మధ్యకాలంలోనే కొందరు వ్యక్తులు ఈ స్థలం నాది అంటూ కాంపౌండ్ వాళ్ళు ఏర్పాటు చేయడం పలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారిందని దానిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆర్ఐ సర్వేయర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఎవరైతే కాంపౌండ్ నిర్మించారు వారిని ఆధారాలతో సహా రావాలని తెలిపినట్లు ఆయనే సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల సంఘం,ప్రజా సంఘాల జేపసీ ఆధ్వర్యం లోములుగులో ఘనంగా జరిగిన గద్దర్ ప్రథమ వర్ధంతి సభ

ప్రజాకవి గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళుల ర్పించిన నాయకులు, కళాకారులు.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 6: కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న అధ్యక్షతన జరిగిన, గద్దర్ ప్రథమ వర్ధంతి సభ జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్లో విజయ వంతంగా జరిగింది. అనంతరం ప్రధాన వక్తలుగా బాదం ప్రవీణ్, ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాయుధ పోరాటంలో పనిచేసి, తన ఒంటిలో తూటాలు ఉన్నా కూడా ప్రజాక్షేత్రంలోనే ఉండి, ప్రజా స్వామ్యబద్ధంగా రాజ్యాంగం ప్రకారం ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామ, గ్రామాన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాలుకు గజ్జగట్టి, గోసి, గొంగడేసి ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించినారు.1949లో జన్మించిన విఠల్ రావు, అలియాస్ గద్దర్ చిన్నతనంలో హాస్టల్లోనే చదువుకొని భూస్వామ్య, బూర్జువా పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, దున్నే వాడికి భూమి కావాలని, ఉద్యమం నిర్వహించిన చరిత్ర గద్దర్ కున్నది. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన కవి, కళాకారుడు జననాట్య మండలిలో పనిచేసి చివరి రక్తం ప్రజల కోసం ధారబోసి, వీర మరణం పొందిన మహోన్నత మైన వ్యక్తి గద్దర్ అని వారన్నారు. సభాధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ, గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్పించాలని, ములుగు కేంద్రంలో, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వం అధికారికంగా గద్దర్ జయంతి, వర్ధంతి కార్య క్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ సభలో అతిథుల సమక్షంలో సీనియర్ కళాకారులు డా" పోరిక సామ్యూల్ నాయక్, ములుగు గద్దర్ పోలేపాక యాకయ్య లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ.మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్.తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజయ్య. ఎమ్మార్పీ సీనియర్ నాయకులు జన్ను రవి మాదిగ. జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు సుంచు రవి.సీనియర్ కళాకారులు డాక్టర్ సామ్యేల్ నాయక్.కళాకారుడు వెంకట్ రామ్ నాయక్. మహిళా సంఘం నాయకులు ఝాన్సీ మరియు మున్ని గారుఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణన్న.పిఎసిఎస్ డైరెక్టర్ బైకని సాగర్.ఎంపీటీసీ, ల ఫోరం నాయకులు పోరిక విజయ్ కుమార్,కళాకారులు రాగుల శంకర్, మోతే రమేష్, ఉపేందర్ బత్తుల, చుంచు రాజేందర్, గద్దల రాజేందర్, ఇనుముల మల్లయ్య, గుండేమీద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, మరియు కౌన్సిలర్లు అధికారులు. పిఎసిఎస్ చెర్మన్ కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంను విజయవంతం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్/
సుల్తానాబాద్‌జి

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నేత కార్మికుల ను ఘనంగా సన్మానిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవ సంఘం అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస చేనేత సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నేత కార్మికులను సన్మానించి నా అనంతరం కనుకుల, తొగర్రాయి ఓదెల మండలం కనగర్తి, గ్రామాలకు చెందిన చేనేత కార్మికులను కనుకులలో ఘనంగా సన్మానించి అనంతరం భోజన వసతి ఏర్పాటు చేయనున్నట్లు నీలయ్య తెలిపారు. జిల్లాలోని పద్మశాలి సంఘం నేతలు అధిక సంఖ్యలో హాజరై జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు ను స్వాగతిస్తూ ప్రజాసంఘాల సంబరాలు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

ఎస్.సి. రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు ను స్వాగతిస్తూ మంగళవారం దళిత ఉద్యమ నేత ముత్యపాగ శ్రీశైలం మాదిగ అధ్వర్యంలో గాజులరామరం చౌరస్తాలో మహనీయుల డాక్టర్. అంబేద్కర్, డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద ఉద్యమ పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ ఫొటోకు పాలాభిషేకం చేసిన ప్రజాసంఘాల నాయకులు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కింద అట్టడుగుస్థాయి వర్గాలకు కూడా సమన్యాయం చేసే విధంగా తీర్పు వచ్చినందుకు ఆనందంతో పండగ చేసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దరువు అంజన్న, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ నాయకులు డప్పు రామస్వామి, మాదిగ స్టూడెంట్ ఫోరం జాతీయ నాయకులు చిరంజీవి, దండోరా ఉద్యమ నాయకులు తిరుపతి, ఎమ్ జె ఎఫ్ సీనియర్ నాయకులు, కళాకారుడు జోగు వెంకట్, బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు దుడ్డు లక్ష్మణ్ ,ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు రవి, మహిళా నాయకురాలు జాజాల రమ్య మాదిగ,దుబ్బాక లక్ష్మణ్ మాదిగ, ముత్యపాగ విజయ్ మాదిగ అధిక సంఖ్యలో మాదిగ ఉప కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోనీ ఆసుపత్రులలో సిబ్బందిని వెంటనే నియమించాలి.



కాలిగా ఉన్న నియామకాలను వెంటనే భర్తీ చేయాలి
రోగులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి.
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కోరిన వొడితల ప్రణవ్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ నియోజకవర్గంలోనీ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కాలిగా ఉన్న సిబ్బందిని వెంటనే నియమించాలని,హాస్పటల్ కు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కోరినట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానలో రోగులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో దవాఖానాలకు అవసరమయ్యే నిధులను వైద్య,ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి తీసుకొచ్చేల కృషి చేస్తానని తెలిపారు.

